RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 02 మే 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:281

# గుర్తింపు ఎన్నికలు...

## విలీనంపై సమగ్ర కార్యాచరణతో రండి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్: ఆర్టీసీ మనుగడ, గౌరవాన్ని పెంపొందించి ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాలని కార్మిక సంఘాల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై అన్ని సంఘాల నాయకులు సమావేశమై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. పీఆర్సీ అంశాన్ని తాము పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి నివాసంలో శుక్రవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికలు, విలీనంపై ఏవిధంగా ముందుకు పోవాలనే దానిపై సంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వం ఎదుట ఆప్షన్లు ఉంచాలని సూచించారు. ఒకవేళ యూనియన్ల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే ఏ యూనియన్‌కు ఆ యూనియన్ తమ ఆప్షన్లు ఇస్తే కామన్‌గా ఉన్న వాటికి ఆమోదం తెలిపి.. భిన్నాభిప్రాయాలు ఉన్న వాటిపై చర్చిద్దామని సీఎం అన్నారు.

మిగతా 2లో



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎంసీ హెచ్ ఆర్ డీ లో మర్యాదపూర్వకం గా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ( బీసీ వెల్ఫేర్) వి హనుమంత రావు.

# డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు



హైదరాబాద్, మే 1, శుక్రవారం డీజీపీ ఆఫీసుకు చేరుకునప్న ఆనంద్ కు డీజీపీ కార్యాలయానికి చేరుకున్న సీవీ ఆనంద్ కు ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, ఆయన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.1991 బ్యాచ్‌కు చెందిన ఆయనకు క్షేత్రస్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు విశేషమైన అనుభవం ఉంది. వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో పనిచేసిన సమయంలో మావోయిస్టు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని శాంతిభద్రతలను కాపాడారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేస్తూ నగర భద్రతలో తనదైన ప్రత్యేక శైలిని ప్రదర్శించారు.సీవీ ఆనంద్ అంటేనే టెక్నాలజీకి మారుపేరు. ఈ-చలాన్, స్పీడ్ గన్స్ వంటి వ్యవస్థలను ప్రవేశపెట్టి ట్రాఫిక్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. రివర్సిబుల్ లేన్లు, ఫ్రీ లెఫ్ట్ వంటి విధానాల ద్వారా వాహనదారుల ఇబ్బందులను తగ్గించడంలో ఆయన విజయం సాధించారు. ఇప్పుడు పూర్తిస్థాయి డీజీపీగా రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ నియంత్రణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆయన ఎలాంటి వినూత్న వ్యూహాలను రూపొందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జూన్2 నాటికి

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

### న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ :- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు.

శుక్రవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రిగారు సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రి సొసైటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాలకు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు.

గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని గుర్తు చేశారు. జర్నలిస్టల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిసానుకూల దృక్పధంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు.

సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుడి పై పెను భారం

## -కేంద్రం పై మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైద్రాబాద్ మే 1,)కేంద్రప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం పై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.ఇది సామాన్యుడిపై పెనుభారం మోపే నిర్ణయం అని ఆయన దుయ్యబట్టారు.

19 కేజీల గ్యాస్ ధరను 993 రూపాయలకు అంటే సుమారు 1000 రూపాయలకు పెంచడం పై శుక్రవారం రోజు ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు.ఒక్కసారిగా 30 నుండి 35 శాతం పెంచడంతో హోటళ్లు,కేఫ్ లు రెస్టారెంట్లతో సహా చిన్న తరహా వీధి వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పచ్చిమబెంగాల్ ఎన్నికలు ముగిసిన 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఎద్దేవా చేశారు.ముమ్మాటికీ ఇది ప్రజలను మోసం చేసేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని పచ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తి కాంగానే కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం అంటే సామాన్యులను మోసం చేయడమే నని ఆయన విమర్శించారు.

కేంద్రం పెంచిన ధరలతో 19 కే జీ ల గ్యాస్ ధర మూడువేలకు మించి పోయిందన్నారు.

కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడుతుందని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉప సంహారించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గాంధీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

వార్తా 4 లో



# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

## తాగునీరు సమస్య రాకుండా చూడాలి

వార్తా 2లో



ప్రజాబలం

02 మే 2026 శనివారం

# పెట్రోలియం ఉత్పత్తులపై రేషనింగ్

నెల క్రితం అంతర్జాతీయంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాల నేపథ్యంలో భారత ఇంధన భద్రతపై నీలి నీడలు కమ్ముకున్నాయి. యుద్ధం ప్రారంభమైన సమయంలో భారత్ వద్ద సుమారు 66 రోజుల వినియోగానికి సరిపడ చమురు నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, గత నెల రోజులుగా అంతర్జాతీయ సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, ప్రధాన సముద్ర మార్గాల్లో రవాణాకు ఆటంకాలు కలగడం వల్ల దిగుమతుల్లో కొంత జాప్యం చోటుచేసుకుంది. ఫలితంగా సరఫరాకు అంతరాయాలు ఏర్పడుతున్నాయి.భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85 శాతం దిగుమతుల పైనే ఆధారపడుతోంది. యుద్ధానికి ముందు రోజుకు సగటున 4.5 నుంచి 5 మిలియన్ బారెళ్ల ముడి చమురును మనం దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ, ప్రస్తుత సరఫరా ఆటంకాల వల్ల ఈ దిగుమతుల్లో 10 నుంచి 15 శాతం వరకు లోటు కనిపిస్తోంది. రష్యా నుంచి వచ్చే చమురు రవాణా మార్గాల్లో బీమా ,షిప్పింగ్ సమస్యలు తలెత్తడం, గల్ఫ్ దేశాల నుంచి వచ్చే సరఫరాలో జాప్యం జరగడం వల్ల రిఫైనరీలకు అందే ముడి చమురు పరిమాణం తగ్గింది. ఈ లోటును పూడ్చేందుకు ప్రభుత్వం గయానా , బ్రెజిల్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, రవాణా ఖర్చులు పెరగడం సవాలుగా మారింది.దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత వస్తుందని ఈ కారణంగానే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం ప్రస్తుతం ఎటువంటి తక్షణ కొరత లేదని, ప్రజలు భయాందోళనతో కొనుగోళ్లు చేయవద్దని విజ్ఞప్తి చేస్తోంది. అయితే, రిటైల్ మార్కెట్‌లో డిమాండ్‌కు సరిపడా సరఫరా చేయడంలో కొన్ని చమురు కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు క్షేత్రస్థాయి నివేదికలు చెబుతున్నాయి. చమురు ధరలు బారెల్ కు 100 డాలర్ల మార్కును దాటి స్థిరంగా కొనసాగితే, భారత్ వంటి దిగుమతి దేశాలపై ద్రవ్యోల్బణ భారం విపరీతంగా పెరుగుతుంది.పశ్చిమాసియాలో పరిస్థితులు మారకపోతే ఇంధన రేషనింగ్ వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి రావచ్చు. రాబోయే రెండు వారాల్లో దిగుమతులు మళ్ళీ గాడిలో పడతాయని, కేంద్రం రష్యా , ఇతర దేశాలతో జరుపుతున్న చర్చలు సఫలమైతే పెట్రోల్, డీజిల్ కొరత సమస్య తలెత్తదని కేంద్రం నమ్మకంతో ఉంది.

కేంద్ర ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం.. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినట్లుగా వస్తున్న ఊహాగానాల్ని కొట్టిపారేసింది. మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ విభాగం నుంచి ధరల పెంపునకు సంబంధించి ఎలాంటి ప్రకటనా రాలేదని.. నకిలీ ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫేక్ సోషల్ మీడియా పోస్టుల్ని కోట్ చేస్తూ.. సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'ఈ ఆర్డర్ నకిలీది. భారత ప్రభుత్వం ఇలాంటి ఉత్తర్వుల్ని అసలు జారీ చేయలేదు.' అని అందులో పేర్కొంది. ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ లీడర్లు ఈ నకిలీ పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.దేశంలో పెట్రోల్ ధర రూ. 10, డీజిల్ ధర రూ. 12.50 పెరిగినట్లు.. భారత పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నుంచి సర్క్యులర్ వచ్చినట్లుగా ఉన్న ప్రెస్ నోట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. దీనినే నకిలీది అని కేంద్రం స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ వార్తల్ని, ప్రకటనల్ని నమ్మొద్దని.. ఇలాంటి వార్తల్ని ధ్రువీకరించుకునేందుకు ఎల్లప్పుడూ అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఛానెళ్లను చూడాలని స్పష్టం చేసింది. దేశంలో ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగానే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 94.77 గా ఉండగా.. డీజిల్ రూ. 87.67 పలుకుతోంది. ముంబైలో పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా రూ. 103.54, రూ. 90.03 వద్ద ఉన్నాయి. ఇక హైదరాబాద్ నగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 107.46 వద్ద ఉండగా.. డీజిల్ ధర రూ. 95.70 వద్ద ఉంది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో చూస్తే.. హైదరాబాద్‌లోనే ధరలు ఎక్కువగా ఉన్నాయి.దేశంలో ఇటీవల 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 29నే బెంగాల్‌లో చివరి దశ పోలింగ్‌తో.. ఎన్నికలు ముగిశాయి. ఈ క్రమంలో.. కొద్ది రోజుల ముందు నుంచే దేశంలో.. ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరల్ని కేంద్రం పెంచుతుందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేం ఉండదని.. పెట్రోలియం మంత్రిత్వ శాఖ, కేంద్రం కూడా బదులిస్తూ వచ్చాయి.అమెరికా- ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చమురు రవాణాకు కీలకంగా ఉన్న హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. మరోవైపు ఇరాన్ ఓడరేవుల్ని అమెరికా దిగ్బంధించింది. అక్కడ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొంది. భారత్‌లోనూ నిల్వలు తక్కువగా ఉన్నాయి. క్రూడాయిల్ ధరలు పెరుగుతున్నాయి. ఒకవైపు.. కొన్ని పెట్రోల్ బంకులు రద్దీగా కనిపిస్తుంటే.. కొన్ని నో స్టాక్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. దీంతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇదే సమయంలో ధరల్ని పెంచుతుందని ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం క్రూడాయిల్ ధర ఏప్రిల్ 30న.. 125 డాలర్ల మార్కును చేరి.. నాలుగేళ్ల గరిష్ఠానికి చేరింది.అటు సరఫరాను పునరుద్ధరించడం, ఇటు ధరలను అదుపులో ఉంచడం ప్రభుత్వానికి కత్తి మీద సాములా మారింది. ప్రస్తుతానికి భయపడాల్సిన పని లేకపోయినా, అంతర్జాతీయ పరిణామాలను బట్టి రాబోయే రోజుల్లో ఇంధన పొదుపు మంత్రం పాటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది.

# గుర్తింపు ఎన్నికలు... విలీనంపై సమగ్ర కార్యాచరణతో రండి

**పీఆర్సీ అంశాన్ని మేం పరిష్కరిస్తాం....**

**గాజులరామారంలో 100, బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో బస్ టెర్మినళ్లు**

**ఒక డ్రైవర్‌నూ ఉద్యోగం నుంచి తొలగించం...**

**ఉద్యోగులు, మేనేజ్‌మెంట్ మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలి..**

**ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**సమ్మె కాలంలో వేతనాల చెల్లింపు, కేసుల ఎత్తివేతకు ఆదేశం...**



మొదటి పేజీ తరువాయి



ఆర్టీసీ బకాయిలు తమ హయాంలోని కావని.. కానీ వాటిని చెల్లించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల నిధులను వాడుకుందని సీఎం గుర్తు చేశారు. ఆర్టీసీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి అంతా కలిసిరావాలని, భావోద్వేగాలు, రాజకీయాల ప్రభావాలకు లోనైతే సంస్థకు నష్టం వాటిల్లుతుందని సీఎం అన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వం వేర్వేరనే భావన తమకెప్పుడూ లేదన్నారు. 2006లో జడ్పీటీసీ సభ్యునిగా గెలిచినప్పటి నుంచి ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, అధ్యక్షునిగా ఉన్న సమయలో ఆర్టీసీ కార్మికులు చేసిన పోరాటాల్లో పాలుపంచుకున్నానని సీఎం గుర్తు చేశారు. సింగరేణి, విద్యుత్ కార్మికులతో పాటు ఆర్టీసీ కార్మికులు బలంగా కోరుకున్నందునే తాము అధికారంలోకి వచ్చామని సీఎం తెలిపారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో నియామకాలు చేపట్టడంతో పాటు బస్సుల సంఖ్యను పెంచామని, కారుణ్య నియామకాలు చేపట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మహాలక్ష్మి పథకంతో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని.. నెలా నెలా చెల్లింపులతో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని సీఎం అన్నారు. పని భారం పెరిగినా క్షేత్ర స్థాయి సిబ్బంది సహనంతో పని చేస్తుండడంతో తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, దూర ప్రాంత ప్రయాణికుల సౌకర్యం కోసం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బస్ టెర్మినళ్లు నిర్మించడానికి ఆర్టీసీకి గాజులరామారంలో వంద ఎకరాలు కేటాయించామని, బహదూర్‌గూడ (శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో)లో 150 ఎకరాలు కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఆర్టీసీని సమున్నత స్థానంలో నిలపాలనే లక్ష్యంతోనే ఈ టెర్మినళ్ల నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల నుంచి డిమాండ్ లేకపోయినా తామే స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు.

ఆర్టీసీలో డీజిల్‌కు ఏటా రూ.2 వేల కోట్లు వ్యయం చేస్తున్నారని.. ఆ వ్యయం తగ్గింపునకే తాము ఈవీల వైపు మొగ్గుచూపుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదాయం పెరగాలంటే ఖర్చు తగ్గించుకోవాలని, దీనికి పక్కా ప్రణాళిక అవసరమని సీఎం అన్నారు. 1000 ఈవీ బస్సులు కొనుగోలు చేసి మెట్రో, ఎంఎంటీఎస్‌తో అనుసంధానం చేసి లాస్ట్ మైల్ కనెక్టివిటీకి కృషి చేస్తామని సీఎం తెలిపారు. అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులను రీకన్‌స్ట్రక్షన్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సంస్థను బలోపేతం చేసుకుని నిలబెట్టుకోవడానికి కార్మికులు సహకరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆర్టీసీలో ఒక్క డ్రైవర్‌ను తొలగించమని ముఖ్యమంత్రి తెలిపారు.

ఆర్టీసీ కార్మికులు, మేనేజ్‌మెంట్ మధ్య గ్యాప్ రాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. డిపో మేనేజర్లు, ఈడీ, ఎండీ స్థాయి అధికారులు తరచూ కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై సుహృద్భావ వాతావరణంలో మాట్లాడుకుంటే సగం సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కార్మిక సంఘాల ప్రతినిధులతో మూడు నెలలకోసారి సమావేశం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అనేక ఇబ్బందులున్నా ఉద్యోగులు, కార్మికులు సమస్యల పరిష్కారానికి తాము పెద్దపీట వేస్తున్నామని సీఎం తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

ఆర్టీసీ సమస్యలను 100 శాతం పరిష్కరిస్తామని.. కార్మికులకు అండగా ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చిన్న చిన్న స్పర్ధలతో సంస్థకు నష్టం వాటిల్లే పనులు చేయకూడదని.. సంస్థ మనుగడ సాగిస్తేనే అందరికీ మేలు జరుగుతుందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలంలో వేతనం, కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, ఎమ్మెల్యే లు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కేఆర్ నాగరాజు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఏ.ఆర్.రెడ్డి, థామస్ రెడ్డి (తెలంగాణ మజ్దూర్ యూనియన్) , అశ్వత్థామ రెడ్డి, శంకర్ (తెలంగాణ మజ్దూర్ యూనియన్ (రి)), వీరాంజనేయులు, వి.ఎస్.రావు (స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్), ఎస్.బాబు, ఈ.వెంకన్న (ఎంప్లాయిస్ యూనియన్), పి.కమల్ రెడ్డి, ఎండీ మౌలానా (నేషనల్ మజ్దూర్ యూనియన్), ఎంకే బోస్, బి.యాదగిరి (కార్మిక పరిషత్), జి.అబ్రహం, మొగుళ్ల రాజిరెడ్డి (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్), రాజిరెడ్డి, బి.యాదయ్య (స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి)), బి.మునిరాములు, కె.యాదయ్య (బహుజన కార్మిక యూనియన్), కె.సత్యనారాయణ, ఎండీ అక్బర్ అలీ (ఆర్టీసీ వర్కర్స్ యూనియన్), కె.మనోహర్‌రావు, ఈ.స్వామి కుమార్ (కార్మిక సంఘ్), పున్న హరికిషన్, గోవింద్ (సామాజిక తెలంగాణ మజ్దూర్ యూనియన్), డి.వి.కె.రావు, కె.హనుమంతు ముదిరాజ్ (తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్), దువ్వాసీ యాదయ్య, సుద్దాల సురేష్ (బహుజన్ వర్కర్స్ యూనియన్) తదితరులు పాల్గొన్నారు.

# వడగాలులపై హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్

# త్రాగునీరు సమస్య రాకుండా చూడాలి

**అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల సరఫరా**

**ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగితే 15 రోజుల్లో నివేదికలు పంపించాలి**

**హీట్ వేవ్‌పై 20 విభాగాలతో సమీక్షించిన**

**రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ :- రాష్ట్రంలో పెరుగుతున్న ఎండలు, వడగాలుల నుంచి ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఆమేరకు సంబంధిత శాఖలు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది -2026లో ఎండలు , వడగాలులు అధికంగా వీచే అవకాశం ఉందని, జూన్ 15 వరకు కూడా అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని , ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై 20 సంబంధిత శాఖలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ, ఇండియన్ మెట్రాలాజికల్ శాఖ కలిసి సమగ్ర తెలంగాణ స్టేట్ హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్ (న్యాప్రా)- 2026 ను రూపొందించాయని ఈ సందర్భంగా హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ -2026ను మంత్రిగారు విడుదల చేశారు.

సమావేశంలో మంత్రిగారు మాట్లాడుతూ ఈ 45 రోజుల్లో రాష్ట్రంలో గ్రామీణ పట్టణప్రాంతాల్లో ఎక్కడకూడా త్రాగునీటి కొరత రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా మోటార్లు కాలిపోతే 24 గంటల్లో మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో డిమాండ్‌కు అనుగుణంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని రోజుకు 14 గంటలు ఫిల్లింగ్ చేసి 15వేల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్నిశాఖలు ముఖ్యంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ ,ఫైర్, హెల్త్ సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి వీలుగా 15 రోజుల్లోగా ప్రభుత్వానికి నివేదికలను పంపించాలని అధికారులను ఆదేశించారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అయినా కూడా అనుకోని పరిస్థితులలో ఎవరైనా చనిపోతే మానవతా దృక్పథంతో వ్యవహరించి తక్షణం ఎక్స్ గ్రేషియో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో నల్గొండ మంచిర్యాల సూర్యాపేట పెద్దపిల్లి జగిత్యాల ఖమ్మం వరంగల్ కరీంనగర్ మహబూబాబాద్ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అధికంగా ఉంటుందని ఈ జిల్లాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఆడుకుంటూ ప్రమాదాలకు గురౌతున్నారని అందువల్ల ఆయా ప్రాంతాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, పోలీస్ , రెవెన్యూ విభాగాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

ఎండలకు సంబంధించిన సమాచారం, అధిక ఉష్ణోగ్రతల వేళ ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు, కూల్ వార్డుల ఏర్పాటు, ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహణ వంటి అంశాలపై చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులలో ఓఆర్ఎస్ ప్యాకట్లను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా వేడి ప్రదేశాలలో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా పరిశ్రమలకు సూచించాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ ఇ డి స్క్రీన్ల ద్వారా ప్రచారం కల్పించాలని స్థానిక సంస్థలు, మున్సిపాల్టీలు ముందుజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ లో దీదీ

కోల్ కత్తా, మే 1, (న్యూస్ పల్స్)పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌ను సందర్శించి, ఈవీఎంల భద్రతపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలోని స్ట్రాంగ్‌రూమ్‌లో మూడు గంటలకు పైగా గడిపిన అనంతరం తీవ్రంగా హెచ్చరించారు. ఓటింగ్ యంత్రాలను లేదా లెక్కింపు ప్రక్రియను తారుమారు చేయడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా చివరిదాకా ఎదుర్కొంటామని ఆమె అన్నారు. మే 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపునకు ముందు, ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆమె రాజకీయ దుమారం రేపారు.దక్షిణ కోల్‌కతాలోని సఖావత్ మెమోరియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో మమతా బెనర్జీ సుమారు మూడు గంటలకు పైగా గడిపారు. భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఈవీఎంలు, బ్యాలెట్ పత్రాలను ఇక్కడ భద్రపరిచారు. సీసీటీవీ ఫుటేజీలో కొన్ని అనుమానాస్పద దృశ్యాలను చూసిన తర్వాతే తాను స్వయంగా రంగంలోకి దిగాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. మొదట అధికారులు ఆమెను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నప్పటికీ, అభ్యర్థిగా తనకున్న హక్కులను గుర్తుచేసి ఆమె లోపలికి వెళ్లారు. "ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు మాత్రమే అనుమతి ఉంటుంది. కానీ ఇక్కడ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు," అని ఆమె మండిపడ్డారుస్ట్రాంగ్‌రూమ్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మమత మీడియాతో మాట్లాడుతూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈవీఎంలను దొంగిలించడానికి లేదా లెక్కింపులో తారుమారు చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకోబోమని, అవసరమైతే ప్రాణాలొడ్డి పోరాడతామని స్పష్టం చేశారు. చాలా చోట్ల ఈవీఎంల నిర్వహణలో లోపాలు ఉన్నాయని, టీవీల్లో వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తమ పార్టీ ప్రతినిధిని అరెస్టు చేయడం ద్వారా ఎన్నికల యంత్రాంగం పక్షపాతంగా వ్యవహరిస్తోందని మమతా ఆరోపించారు.

# గ్యాస్ బండ మోతే మోడీ గిఫ్ట్

హైదరాబాద్, మే 1,ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మేడే కానుకగా హోటల్ కార్మికులకు ఇచ్చిన బహుమతి కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడమేనని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను కేటీఆర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సిగాచీ పరిశ్రమలో కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీర శూరకర్ణలా మాట్లాడారని, ఎన్నికలు అయ్యాక కుంభకర్ణుడిలా మారిపోయాడని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు జేమ్స్ బాండ్‌లా బాండు పేపర్లు ఎందుకు రాసిచ్చారని ప్రశ్నించారు. హామీల గురించి అడిగితే బూతులు తిడుతున్నారని ధ్వజమెత్తారు. తాను ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ఎలా ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి సీఎంను చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎలాగూ మరోసారి ముఖ్యమంత్రి కాబోరని, కానీ ఉన్నన్నాళ్లైనా నాలుగు మంచి పనులు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కార్మికులు అంటే రేవంత్ రెడ్డికి లెక్కలేదని అన్నారు. రాహుల్ గాంధీ అడుగు పెడితే ఉన్న ఆటోలు అమ్ముకున్నాడు

తాను కొన్ని కొన్ని నెలల క్రితం పార్టీ కార్యాలయం వద్ద కారు అందుబాటులో లేకపోవడంతో మస్రత్ అలీ అనే వ్యక్తి ఆటోను ఎక్కానని తెలిపారు. ఆ సమయంలో ఆయనతో మాట్లాడానని, ఆయన చెప్పిన విషయాల విని ఆందోళన చెందానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే మస్రత్ అలీ ఆటోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కారని, ఆ సమయంలో అతనికి రెండు ఆటోలు ఉండేవని చెప్పారు. రాహుల్ గాంధీ ఎక్కిన తర్వాత ఆయన తన ఆటోలను అమ్మేసుకుని కిరాయి ఆటో నడుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కొందరి అడుగు అలా ఉంటుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.



హైద్రాబాద్ మే.1 హైదరాబాదులో డీజీపీ కార్యాలయంలో నూతనంగా వచ్చిన డీజీపీ సివి ఆనంద్ గని మర్యాద పూర్వకంగా కలిసి గోల్డ్ పూతతో తయారుచేసిన క్రికెట్ బ్యాటను డీజీపీ కి అందజేసిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి సంజీవరావు, శ్రీనివాస్ , బొల్లం మధు పాల్గొన్నారు..

# ఆర్ఐఎస్ఎంను ప్రారంభించిన గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్



హైదరాబాద్, మే 01: విద్యా రంగాన్ని భవిష్యత్ నైపుణ్యాలతో అనుసంధానించే ఒక కీలక చర్యలో భాగంగా రామయ్య యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్, రామయ్య మెడికల్ కాలేజ్, రామయ్య మెమోరియల్ హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్(మెడికల్) బెంగళూరులో రామయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్(రిస్మ్) పేరిట డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయంను ప్రారంభించడానికి, ప్రముఖ ప్రభుత్వ పరిశోధనా విశ్వవిద్యాలయమైన యూనివర్సిటీ ఎట్ అల్బనీ, స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్లు గోకుల ఎడ్యుకేషన్ ఫౌండేషన్(మెడికల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ గురుచరణ్ గొల్లెర్కేరి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీ ఎట్ అల్బనీ అధ్యక్షుడు హవిడాన్ రోడ్రిగ్జ్ తోకలసి ఆయన మాట్లాడుతూ తదుపరి తరం స్టెమ్, మేనేజ్‌మెంట్ సంస్థగా రూపుదిద్దుకున్న రిస్మ్, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పరిసరాలకు విద్యార్థులను సిద్ధం చేస్తూ, పరిశోధన, వాస్తవ ప్రపంచ వినియోగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రపంచ ప్రమాణాలతో కూడిన, పరిశ్రమలకు అనుగుణమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం తమ మొదటి విద్యా సంవత్సరాన్ని ఆగస్టు-26లో ప్రారంభించనుందని తెలిపారు.

# కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## ...టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

## సంగారెడ్డిలో ఘనంగా మే డే వేడుకలు

సంగారెడ్డి మే 1 :అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అమోఘమని అన్నారు. సమాజ నిర్మాణంలో కార్మికులు కీలక శక్తిగా నిలుస్తారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి భద్రత, న్యాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడు గౌరవంతో జీవించేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు.

అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కార్మికులు తమ పనుల్లో భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. పరిశ్రమలు, ఫ్యాక్టరీల్లో పని చేసే కార్మికుల రక్షణ కోసం తీసుకునే జాగ్రత్తలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, అవగాహనతో పనిచేస్తే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అనంతరం కార్యక్రమంలో కొందరు కార్మికులకు లేబర్ గుర్తింపు కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభు గౌడ్,కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ,అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 6న భారత్ డిఎంఎఫ్, రతన్ టాటా ఇన్నోవేషన్ సమ్మిట్

## భారత క్రియేటర్ ఎకానమీకి కొత్త అధ్యాయం

అమరావతి మే 1 భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న క్రియేటర్ ఎకానమీని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా, భారత్ డిజిటల్ మీడియా ఫెడరేషన్ మరియు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అమరావతి సంయుక్తంగా 'క్రియేటర్ జోన్ డిజిటల్ సమ్మిట్ 2026' అధికారిక ప్రకటన పోస్టర్‌ను ఆవిష్కరించాయి. ఈ సమ్మిట్ 2026 జూన్ 6న అమరావతిలోని RTIHలోనిర్వహించబడనుంది.

ఈ కార్యక్రమంలో రాహుల్ రెడ్డి (జాయింట్ డైరెక్టర్, ఇంక్యుబేషన్, APIS--RTIH అమరావతి), విశ్వా జవీ (స్థాపకుడు ట అధ్యక్షుడు -- భారత్ , విపిన్ ఉన్ని (సహ-స్థాపకుడు ట ఉపాధ్యక్షుడు -- భారత్ పాల్గొన్నారు. మీమ్ క్రియేటర్లు, ట్రావెల్ వ్లాగర్లు, ఫుడ్ ఇన్ఫ్లుయెన్సర్లు, ఎడ్యుకేటర్లు, యూట్యూబర్లు, అలాగే స్టార్టప్ వ్యవస్థాపకులు వంటి విభిన్న రంగాల క్రియేటర్లు ఉత్సాహంగా హాజరయ్యారు. మీడియా ప్రతినిధులూ పాల్గొని పరిశ్రమలో ఉన్న ఆసక్తిని ప్రతిబింబించారు.

'క్రియేటర్ జోన్ డిజిటల్ సమ్మిట్' ఒక సమగ్ర "క్రియేటర్ జోన్" ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామీణ, ప్రాంతీయ, పట్టణ ప్రాంతాల క్రియేటర్లను ఒకే అభివృద్ధి వేదికపైకి తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశ్యం. సృజనాత్మకత, కంటెంట్, టెక్నాలజీ సమన్వయంతో ఆర్థిక విలువను సృష్టించే భారత 'ఆరెంజ్ ఎకానమీ' వేగవంతం చేయడంలో ఇది భాగంగా ఉంది.




రాహుల్ రెడ్డి మాట్లాడుతూ,

»»RTIH ఎల్లప్పుడూ ఇన్నోవేషన్ ఆధారిత ఎకోసిస్టమ్‌లను ప్రోత్సహించడంలో కట్టుబడి ఉంది. భారత్ DMFతో ఈ భాగస్వామ్యం ద్వారా అమరావతిని సృజనాత్మక మరియు డిజిటల్ ప్రతిభకు కేంద్రంగా నిలపాలని మా లక్ష్యం" అన్నారు.

విశ్వా జవీ మాట్లాడుతూ,

"భారత క్రియేటర్ ఎకానమీ ఇక ఎదుగుతున్న రంగం కాదు---ఇది ఒక ప్రధాన శక్తి. 'క్రియేటర్ జోన్' ద్వారా క్రియేటర్లు కేవలం కంటెంట్ సృష్టించడం మాత్రమే కాదు, స్థిరమైన బ్రాండ్లు మరియు కెరీర్లు నిర్మించడానికి మేము ఒక క్రమబద్ధమైన వేదికను సృష్టిస్తున్నాం" అన్నారు.

విపిన్ ఉన్ని మాట్లాడుతూ,

"గ్రామీణ మూలాల నుంచి డిజిటల్ విస్తరణ వరకు---ఇది విస్తృత స్థాయిలో అవకాశాలను వెలికితీయడం గురించి. 'క్రియేటర్ జోన్' ఆశయాలను అవకాశాలతో కలిపి, అభిరుచిని వృత్తిగా మార్చేలా రూపుదిద్దుకుంది" అన్నారు.

# ఉదయలక్ష్మికి ఘన సన్మానం



హైద్రాబాద్ మే.1 మే డే సందర్భంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో శ్రీమతి ఉదయలక్ష్మి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సేవాదళ్ విభాగం జాతీయ కార్యదర్శి అల్లాజి గారు మాట్లాడుతూ సంఘసంస్కర్తగా రచయిత్రిగా సామాజికవేత్తగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంతోమంది కార్మికులను ప్రోత్సహిస్తూ వారి కుటుంబాలకు సేవా సహకారం అందిస్తూ నిరంతరం సేవ చేస్తున్న ఉదయలక్ష్మి గారిని మేడే సందర్భంగా సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని తెలుపుతూ ఉదయలక్ష్మి గారి స్ఫూర్తితో సేవాదళ్ విభాగం ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమానికి మరింతగా కృషి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా శ్రీమతి ఉద్యలక్ష్మి గారు మాట్లాడుతూ మేడే సందర్భంగా తనకు జరిగిన సన్మానాన్ని కార్మికులకు అంకితం చేస్తూ కార్మికులకు వారి కుటుంబాలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలుపుతూ ముందు ముందు కార్మికుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సహకారంతో దివ్యాంగులకు కార్మికులకు మరింత సేవ సేవ చేయనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో దివ్యాంగుల విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు శారద ఐపిసి నాయకులు మానస సంధ్య తదితరులు పాల్గొన్నారు

# గాంధీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



గాంధీ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుక్రవారం ప్రారంభించారు.

ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌లో ఉండే వివిధ విభాగాలు, వాటి పనితీరును డాక్టర్లు మంత్రికి వివరించారు.

ఉస్మానియాలో 18 నెలల చిన్నోడిని సక్సెస్‌ఫుల్‌గా లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేసిన ఉస్మానియా గ్యాస్ట్రోఎంట్రాలజీ హెచ్‌వోడీ, డాక్టర్ మధుసూదన్‌ను మంత్రి ఈసందర్భంగా సన్మానించారు.

గాంధీ ఐవీఎఫ్ సెంటర్‌లో ఐవీఎఫ్ చేయించుకుని అక్కడే కవల పిల్లలకు జన్మనిచ్చిన దంపతులను కలిసి వారికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆ దంపతులు తమ సంతోషాన్ని మంత్రితో పంచుకున్నారు.

ప్రభుత్వానికి, డాక్టర్లు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

గాంధీ ఐవీఎఫ్ సెంటర్ హెడ్, డాక్టర్ శోభ, ఇతర డాక్టర్లు సిబ్బందిని అభినందించిన మంత్రి, వారిని సన్మానించారు.

అనంతరం గాంధీ మెడికల 68వ బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని, విద్యార్థులకు పట్టాలు అందజేశారు.

మంత్రి స్పీచ్ పాయింట్స్:

ఈ రోజు మీరు డిగ్రీతో పాటు, సమాజానికి సేవ చేయాల్సిన ఒక పవిత్ర బాధ్యతను తీసుకుంటున్నారు.

మీ విజయంలో మీ కుటుంబ సభ్యులు, అధ్యాపకుల పాత్ర ఎంతో గొప్పది. అందరికీ నా హృదయపూర్వక అభినందనలు.

వైద్య వృత్తి అనేది ఒక ఉద్యోగం కాదు. జీవితాంతం మానవసేవకు అంకితమయ్యే కర్తవ్యము.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ వృత్తి ప్రధాన లక్ష్యం.

నైతికతతో, కరుణతో సేవ చేసే వైద్యుడికి సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుంది.

మెడికల్ కాలేజ్ అనేది కేవలం భవనం కాదు. జ్ఞానం, నైతిక విలువలు, కరుణ కలిసే స్థలం. ఇక్కడే భవిష్యత్ వైద్యులు తయారవుతారు.

170 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన గాంధీ హాస్పిటల్ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ప్రాధాన్యం కలిగిన ఆసుపత్రిగా ఎదిగింది.

1851లో చిన్న ఇన్ఫర్మరీగా ప్రారంభమైన ఈ ఆసుపత్రి, ప్రస్తుతం దేశంలోనే అతిపెద్ద టెర్టియరీ కేర్ సెంటర్లలో ఒకటిగా నిలిచింది.

డెంగ్యూ, స్వైన్ ఫ్లూ, కోవిడ్ వంటి మహమ్మారుల సమయంలో గాంధీ హాస్పిటల్ ముందుండి సేవలందించింది.

కోవిడ్ సమయంలో లక్ష మంది పేషెట్లకు చికిత్స అందించిన ఘనత గాంధీ సొంతం.

1954లో స్థాపించబడిన గాంధీ మెడికల్ కాలేజ్ గత ఏడు దశాబ్దాలుగా దేశానికి వేలాది మంది వైద్యులను అందించింది.

ఇక్కడ చదివిన మీరు కూడా ఉన్నతస్థాయికి ఎదిగుతారని ఆకాంక్షిస్తున్నా.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి గాంధీ హాస్పిటల్‌ను మరింత బలోపేతం చేస్తున్నాం.

అరుదైన ఓ జబ్బుతో బాధపడుతున్న 18 నెలల చిన్నారికి.. రెండ్రోజుల క్రితమే ఉస్మానియా హాస్పిటల్‌లో సక్సెస్‌ఫుల్‌గా మన డాక్టర్లు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు.

లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ శస్త్రచికిత్సను ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా చేయించాం.

ఇలాంటి అవయవమార్పిడి వైద్య సేవలను విస్తరించేందుకు గాంధీ హాస్పిటల్‌లో 40 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక స్టేట్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేసుకుని, ఈరోజు ప్రారంభించుకున్నాం.

ఇందులో 6 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, 25 పడకలతో 3 ఐసీయూలు, ప్రత్యేక ఐసోలేషన్ వార్డు సదుపాయాలు ఉన్నాయి.

టిమ్స్ సనత్‌నగర్‌లో మరో ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతోంది.

రాష్ట్రంలోని ఏడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం.

2024లో గాంధీలో ప్రారంభించిన ఐవీఎఫ్ సెంటర్ ద్వారా అనేక మంది దంపతులు సంతానం పొందుతున్నారు.

ఇక్కడే ఐవీఎఫ్ చేయించుకున్న దంపతులకు పండంటి కవలలు జన్మించారు.

ఇప్పుడే ఆ తల్లిదండ్రులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశాను.

వారి సంతోషం చూసి నాకు చాలా సంతృప్తి కలిగింది.

గాంధీ, పేట్లబుర్జ్ ఐవీఎఫ్ సెంటర్లు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.

ఎంతో దంపతుల సంతాన కలను నెరవేరుస్తున్నాయి.

ఐవీఎఫ్ సేవలను మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు విస్తరిస్తున్నాం.

గాంధీ హాస్పిటల్‌లో మదర్ మిల్క్ బ్యాంక్‌ను కూడా ఈరోజు ప్రారంభించుకున్నాం.

రోజుకు 30 నుంచి 40 వరకు ప్రసవాలు జరుగుతున్న ఈ ఆసుపత్రిలో, శిశువులకు తల్లి పాలు అందుబాటులో లేకపోయిన సందర్భాల్లో ఈ బ్యాంక్ ఎంతో ఉపయోగపడుతుంది.

అదే విధంగా 10 పడకలతో సబ్‌స్టెన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్, డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల బారిన పడిన వారికి చికిత్స అందిస్తున్నాం.

మా ప్రభుత్వం విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.

ప్రస్తుతం రాష్ట్రంలో 35 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. గత రెండేళ్లలో కొత్తగా 9 మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశాం.

కాలేజీలు ఏర్పాటు చేయడమంటే.. జీవోలు ఇచ్చి వదిలేయలేదు.

ప్రతి కాలేజీలో, ప్రతి హాస్పిటల్‌లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.

మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఈ లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్, వర్చువల్ అనాటమీ టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నాం.

గోషామహల్‌లో 2,000 పడకలతో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం.

గాంధీ, ఉస్మానియా విద్యార్థుల కోసం 210 కోట్ల రూపాయలతో అత్యాధునిక హాస్టల్ భవనాలు నిర్మిస్తున్నాం.

యూజీ, పీజీ విద్యార్థుల, సీనియర్ రెసిడెంట్ల స్టైఫండ్లు 15 శాతం పెంచాం.

గత రెండేళ్లలో పీజీ సీట్లు 1,121 నుంచి 1,266కు పెరిగాయి. మరో 388 సీట్లకు అనుమతి కోసం ప్రతిపాదనలు పంపించాం.

ప్రతి మెడికల్ కాలేజీకి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేశాం.

జిల్లా స్థాయిలో స్పెషాలిటీ సేవలను అందించేందుకు 5 స్టాండ్‌అలోన్ పీజీ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం.

గత రెండేళ్లలో ఆరోగ్యశాఖలో సుమారు 12,700 పోస్టులను భర్తీ చేశాం. మరో 4,200 పోస్టుల భర్తీ కొనసాగుతోంది.

కొత్త ఆసుపత్రులు, ఎన్‌సీడీ క్లినిక్స్, డయాలసిస్ సెంటర్లు, ట్రామా కేర్ యూనిట్లు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం.

వైద్య ఖర్చుల కారణంగా ఏ కుటుంబం ఇబ్బందులు పడకూడదు.

అందుకే ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాం.

డాక్టర్లుగా మీ జ్ఞానం రోగాన్ని నయం చేస్తుంది. కానీ, మీరు పేషెంట్ల పట్ల చూపించే కరుణ ఒక మనిషిని పూర్తిగా స్వస్థత పొందేలా చేస్తుంది.

లాభం మాత్రమే లక్ష్యంగా కాకుండా, రీజనబుల్ చార్జీలతో నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో మీరు ముందుకు సాగుతారని అకాంక్షిస్తున్నాను.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ, డాక్టర్ బల్మూర్ వెంకట్, హెల్త్ యూనివర్సిటీ వీసీ రమేశ్ రెడ్డి, డీఎంఈ నరేంద్ర కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఇందిరా, సూపరింటెండెంట్ వాణి తదితరులు పాల్గొన్నారు

## రైల్వే ఆస్పత్రికి దిక్కేది...

విజయవాడ ,మే1, రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ప్రాణాలకు రక్షణగా నిలవాల్సిన విజయవాడ రైల్వే డివిజనల్ ఆస్పత్రి ఇప్పుడు సమస్యల నిలయంగా మారింది. దక్షిణ మధ్య రైల్వేలో కీలకమైన ఈ ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు కరువవ్వడంతో రోగులు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరడంతో రైల్వే కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు ఎంత దారుణంగా ఉన్నాయంటే.. ఆపరేషన్ ముగిసిన తర్వాత రోగులను వార్డులకు తరలించడానికి కనీసం వీల్ చైర్లు, స్ట్రెచర్లు కూడా అందుబాటులో లేవు అనే ఆరోపణలు వినపడుతున్నాయి.ఆపరేషన్ థియేటర్ నుంచి నడుచుకుంటూనే వార్డులకు వెళ్లాలని నర్సింగ్ సిబ్బంది రోగులకు సూచిస్తుండటం కలకలం రేపుతోంది. ముఖ్యంగా వృద్ధులు, శస్త్రచికిత్స చేయించుకున్న రోగులు నడవలేక నరకం చూస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల పట్ల ఇంతటి అమానవీయంగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వేసవి ఎండలుమండిపోతున్న తరుణంలో ఆస్పత్రిలో కనీస తాగునీటి సౌకర్యం కూడా లేదు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న వాటర్ కూలర్లు చాలా కాలంగా మరమ్మతులకు గురై పని చేయడం లేదు.ఉక్కపోత, ఎండ వేడితో రోగులు అల్లాడుతుంటే.. కనీసం తాగడానికి చల్లని నీరు కూడా అందించలేకపోవడం అధికారుల అసమర్థతకు అద్దం పడుతోంది. వార్డుల్లో కనీస గాలి కూడా ఆడక రోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. రైల్వే ఉద్యోగులు తమ వేతనం నుంచి నిరంతరం మెడికల్ ఫీజులు చెల్లిస్తున్నా, వారికి అందాల్సిన వైద్య సేవల్లో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంలో రైల్వే ఉన్నతాధికారులు ఘోరంగా విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. డివిజనల్ ఆస్పత్రిలో నెలకొన్న ఈ అధ్వాన్న పరిస్థితులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలని రైల్వే ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## సీఆర్డీఏ ఆఫీసులో కలెక్టర్స్ కాన్ఫరెన్స్

విజయవాడ ,మే1, రాష్ట్రంలో పాలనను మరింత వేగవంతం చేసేందుకు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబుమరోసారి జిల్లా కలెక్టర్లతో ముఖాముఖి భేటీ కానున్నారు. మే 7, 8 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ భారీ సమావేశానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 28 జిల్లాల కలెక్టర్లతో పాటు ఉన్నతాధికారులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్నారు. సాధారణంగా కలెక్టర్ల సమావేశాలు సచివాలయంలో జరుగుతుంటాయి. అయితే, ఈసారి ప్రభుత్వం వేదికను మార్చే ఆలోచనలో ఉంది.నూతనంగా నిర్మించిన సీఆర్డీఏ కార్యాలయాన్ని ఈ సమావేశానికి వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. అక్కడ నిర్మించిన కాన్ఫరెన్స్ హాల్ అత్యంత విశాలంగా ఉండటంతో పాటు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ స్క్రీన్స్, సౌండ్ సిస్టమ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రజెంటేషన్లు ఇవ్వడానికి, జిల్లాల వారీగా డేటాను విశ్లేషించడానికి ఈ భవనం అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు రోజుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రధానంగా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించనున్నారు.కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, రోడ్ల మరమ్మతులు, రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పనుల పురోగతిపై కలెక్టర్లకు దిశానిర్దేశం, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై ప్రజల నుంచి వస్తున్న స్పందన వంటి అంశాలపై చర్చిస్తారు.

ఈ సమావేశ తేదీలకు సంబంధించి సాధారణ పరిపాలన శాఖ నుండి ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు ప్రాథమిక సమాచారం అందింది. దీనిపై అధికారిక జీఓ త్వరలోనే విడుదల కానుంది. దాదాపు ఎనిమిది నెలల తర్వాత జరుగుతున్న పూర్తిస్థాయి కలెక్టర్ల సమావేశం కావడంతో, పాలనలో వేగం పెంచేలా సీఎం చంద్రబాబు కఠిన ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## సింహపురిలో మహానాడు...

నెల్లూరు ,మే1, తెలుగుదేశం పార్టీ ప్రతి సంవత్సరం మే నెలలో నిర్వహించే మహానాడు వేదికపై పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ వార్షిక సభను ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించాలని భావించినప్పటికీ, తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో వేదికను నెల్లూరు జిల్లాకు మారుస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎన్టీఆర్ జయంతిపురస్కరించుకుని ఈ మెగా ఈవెంట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.వేదిక మార్పుకు ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఒక కారణంగా కనిపిస్తోంది. జూన్ లేదా జూలై నెలల్లో ప్రధాని మోదీ ఉత్తరాంధ్రలో భారీ బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకే ప్రాంతంలో తక్కువ వ్యవధిలో రెండు భారీ రాజకీయ సభలు నిర్వహించడం వల్ల జన సమీకరణ మరియు భద్రతా పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని భావించిన పార్టీ, వ్యూహాత్మకంగా వేదికను నెల్లూరుకు మార్చాలని నిర్ణయించింది. రాజకీయ పరంగా చూస్తే, నెల్లూరు జిల్లాలో మహానాడు నిర్వహించడం వెనుక టీడీపీ పెద్ద స్కెచ్ వేసినట్లు కనిపిస్తోంది.ఇటీవల నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు వైఎస్సార్సీపీ అసమ్మతి నేతలు టీడీపీలో చేరడం, జిల్లాలో పార్టీకి పెరిగిన ఊపును మరింత పెంచడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశం. దక్షిణ కోస్తాలో పార్టీ కేడర్‌ను స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి సిద్ధం చేయడానికి ఈ వేదికను వాడుకోవాలని అధిష్టానం భావిస్తోంది. ప్రస్తుత పరిణామాల ప్రకారం, నెల్లూరులోని అనువైన ప్రదేశాలను పార్టీ ముఖ్య నేతలు ఇప్పటికే పరిశీలిస్తున్నారు. లక్షలాదిగా వచ్చే కార్యకర్తలు మరియు నాయకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మైదానాలు, రవాణా సౌకర్యాలను జిల్లా నేతలు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాల వారీగా 'మినీ మహానాడు'లు నిర్వహించి, చివరగా నెల్లూరులో జరిగే ప్రధాన మహానాడుతో పార్టీ శ్రేణుల్లో పూర్తిస్థాయిలో జోష్ నింపాలని చంద్రబాబు నాయుడు వ్యూహ రచన చేస్తున్నారు.

## ఘాట్ రోడ్డులో ఆటో బోల్తా.. నలుగురి మృతి

పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాలకొండ నుంచి సీతంపేట వెళ్లే మార్గంలోని ఘాట్ రోడ్డులో ఓ ఆటో బోల్తా పడిన ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. బొబ్బిలి నుంచి పార్వతీపురం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులకు పాలకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆటో డ్రైవర్తోపాటు ముగ్గురు మహిళా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. వారిని సీతంపేట ఏజెన్సీకి చెందిన గిరిజనులుగా పోలీసులు భావిస్తున్నారు.

## బెజవాడ వైసీపీకి నేతలు కావలెను..

విజయవాడ ,మే1,ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ? నియోజకవర్గ సమన్వయకర్తల పనితీరు ఇప్పుడు పార్టీలోనే చర్చగా మారింది. మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా? 2024 ఎన్నికల్లో ఒక్క చోట కూడా పార్టీ బోణీ కొట్టలేదు. కూటమి పార్టీలు వంద శాతం సీట్లు గెల్చుకోగా?జిల్లాలో వైసీపీ జీరో అయింది. అయితే? అంత ఘోరమైన ఓటమి నుంచి కూడా త్వరగా కోలుకున్న పార్టీ అధిష్టానం రెండేళ్ళుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తోంది. కానీ? ఉమ్మడి కృష్ణాలోని నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు చాలామంది అధిష్టానం పిలుపునిచ్చిన స్థాయికి తగ్గట్టుగా స్పందించడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఈ వ్యవహారం పెద్దల దృష్టికి కూడా వెళ్ళిందట. దీంతో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు, స్థానిక నేతల పనితీరుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్ రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల అక్రమాలకు సంబంధించి స్థానిక పార్టీ నేతలు అనుకున్న స్థాయిలో రెస్పాండ్ అవ్వటం లేదన్నది ఫ్యాన్ అధిష్టానం అభిప్రాయం. కేవలం కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్చార్జ్‌లు అనుకున్న స్థాయిలో స్పందిస్తున్నారని, ఎక్కువ చోట్ల సైలెంట్ మోడ్‌లో ఉండటంపై ఆరా తీస్తున్నారట. ప్రధానంగా మచిలీపట్నం రాజకీయాలు గతంలో లేనంత హాట్ హాట్ గా మారిపోయాయి. ఇక్కడ నిత్యం మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని వర్గాల మధ్య నువ్వా నేనా అన్నట్టు ఉంటోంది. మంత్రికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు పేర్ని. నియోజకవర్గంలో ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిపై కూడా క్షేత్రస్థాయికి వెళ్ళి ఆందోళనకు దిగుతున్నారు. పామర్రులో ఇసుక, మట్టి దోపిడీ, పేకాట, చెరువు తవ్వకాల మీద మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆందోళన చేయటంతో పాటు సోషల్ మీడియాలో కూడా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు చేస్తున్నారు. పెనమలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యవహారాలపై ఇన్చార్జ్ దేవభక్తుని చక్రవర్తి నిత్యం ఆందోళనకు చేయటం ద్వారా ఎమ్మెల్యే కంట్లో నలుసుగా మారారనేది లోకల్ టాక్.అటు నందిగామలో మొండితోక బ్రదర్స్ వర్సెస్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్న విధంగా వ్యవహారం మారింది. ఈ పోరులో మొండి తోక బ్రదర్స్ పై స్థానికంగా పలు కేసులు కూడా నమోదయ్యాయి. అటు వల్లభనేని వంశీ కూడా ఎన్ని కేసులు పెడుతున్నా గన్నవరంలో ఇళ్ళ పట్టాల సమస్యకు సంబంధించి నేరుగా జిల్లా కలెక్టర్ కలిసి మరి ఫిర్యాదులు చేస్తున్నారు. మైలవరంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, ఆయన బావమరిది పోసాని కోటేశ్వర రావు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారంటూ ఆరోపిస్తున్నారు జోగి రమేష్. బూడిద, మైనింగ్,మట్టి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ధ్వజమెత్తుతున్నారాయన. వీళ్ళు తప్ప మిగతా ఎవరూ? పార్టీ ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వైసీపీ అధిష్టానం గుర్తించినట్టు తెలిసింది. ప్రధానంగా విజయవాడ నగరాన్ని పరిశీలిస్తే? ఇక్కడ నుంచి గతంలో వెలంపల్లి శ్రీనివాస్ మంత్రిగా పని చేశారు. కానీ? అధికారం కోల్పోయిన దగ్గర నుంచి ఆయన పార్టీ ఆదేశించిన కార్యక్రమాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు తప్ప? నియోజకవర్గంలో పెద్దగా ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహించడం లేదని నాయకులే మాట్లాడుకుంటున్నారు.విజయవాడ సెంట్రల్ నుంచి ఇన్చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కూడా పెద్దగా నోరు విప్పని పరిస్థితి ఉందనేది లోకల్ టాక్. మల్లాది విష్ణు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బోండా ఉమా సైతం ఆయన మీద పెద్దగా విమర్శలు చేయలేదన్న సంగతి గుర్తు చేసుకుంటున్నారు స్థానికులు.

ఎన్నికల సమయంలో గద్దె రామ్మోహన్ పై అనేక విమర్శలు చేసిన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ ఇప్పుడు జిల్లా అధ్యక్షుడు కావడంతో నియోజకవర్గం కంటే జిల్లా వ్యవహారాలపై ఫోకస్ పెడుతున్నారట. ఇక జగ్గయ్యపేటలో కొత్తగా ఇన్చార్జ్ పదవి పొందిన నాగేశ్వరరావు, తిరువూరు ఇన్చార్జ్ స్వామిదాస్ పనితీరు ఆశించిన స్థాయిలో లేదన్నది అధిష్టానం అభిప్రాయం.

వీళ్ళందరి పనితీరుకు సంబంధించి స్థానికంగా ఉన్న నియోజకవర్గాల అబ్జర్వర్ల నుంచి నివేదికలు సేకరించిన అధిష్టానం?.సైలెంట్‌గా ఉన్న వాళ్ళని యాక్టివేట్ చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది.

## సింగర్ మంగ్లీ కేసు
## బ్యాంకు అధికారులకు పోలీసుల లేఖ

హైదరాబాద్ సింగర్ మంగ్లీపై నమోదైన కేసులో వెలుగులోకి కీలక అంశాలు వచ్చాయి. మంగ్లీ తమ్ముడు శివ చౌహాన్ బ్యాంకు ఖాతాకు రామావత్ మధు అకౌంట్ నుండి మూడు సార్లు డబ్బులు జమ అయ్యాయని, డబ్బులు వచ్చిన మరుసటి రోజే విత్ డ్రా అయినట్లు పోలీసులు గుర్తించారు. రామావత్ మధు బ్యాంకు ఖాతాలను సీజ్ చేసి, శివ చౌహాన్, మధు, హిమకాంత్ రెడ్డి బ్యాంకు ఖాతాల వివరాలు ఇవ్వాలని బ్యాంకు అధికారులకు పోలీసులు లేఖ రాసారు.

# ఏపీకి కేంద్రం భారీగా నిధులు...

విజయవాడ, మే 1, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరోసారి తీపికబురు చెప్పింది.. మరోసారి భారీగా నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ.1,399 కోట్లు రిలీజ్ చేశారు. ఈ నిధుల్లో రూ.1,123 కోట్లు 2025-26 ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ బకాయిల కింద కేంద్రం ఇచ్చింది. మరో రూ.69 కోట్లు 2026-27 ఆర్థిక సంవత్సరం పరిపాలన ఖర్చుల కింద.. రెండు రోజుల మరో రూ.207 కోట్లను జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ విడుదల చేసింది. దీన్ దయాల్ అంత్యోదయ యోజన పథకం కింద 2026?27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 207 కోట్ల నిధులు మంజూరు చేశారు.కేంద్రం విడుదల చేసిన నిధులకు ఏపీ ప్రభుత్వం వాటా 25 శాతం దాదాపు రూ.374.38 కోట్లు కలిపి సుమారు రూ.1500 కోట్ల మెటీరియల్ నిధులు అకౌంట్లలో జమ చేయనున్నారు. ఈ మొత్తం నిధులతో ఉపాధిహామీ పథకం మెటీరియల్, పరిపాలనా వ్యవహారాల బకాయిలు చెల్లించనున్నారు. ఈ నిధులతో ముందుగా పాత బకాయిలు చెల్లించడానికి ప్రాధాన్యం ఇస్తారు. కేంద్రం నిధులు విడుదల చేయడంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. నరేగా కింద 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1192.16 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందకరం. ఇందులో మెటీరియల్ కంపోనెంట్‌కు రూ. 1123.15 కోట్లు, అడ్మిన్ కంపోనెంట్‌కు రూ. 69.01 కోట్లు విడుదలయ్యాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కృతజ్ఞతలు. ఈ నిధులు గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచి, మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడతాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ నిధులు ప్రతి గ్రామానికి చేరి, ఉపాధి, గౌరవం, అవకాశాలుగా మారుతున్నాయి' అంటూ కేంద్రమంత్రి పెమ్మసాని ట్వీట్ చేశారు.'వ్యవసాయానికి నీరు ప్రాణాధారం. చిఆఅ?ఖఓఋజ 2.0 పథకం కింద 2026?27 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు ?24.23 కోట్ల నిధులు విడుదల కావడం సంతోషకరం. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నిధులు వాటర్‌షెడ్ అభివృద్ధి పనులకు వేగం తీసుకువచ్చి, నీటి సంరక్షణను బలోపేతం చేసి, గ్రామీణ రైతుల జీవనోపాధిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వాతావరణ మార్పులకు తట్టుకునే స్థిరమైన వ్యవసాయానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు' అన్నారు పెమ్మసాని.

# చెన్నైలో హంగ్ లెక్కలు
# సీఎం ఎవరనే అంశంపై బెట్టింగ్స్

చెన్నై, మే 1, తమిళనాడులో గందరగోళ ఎగ్జిట్ పోల్స్ తో మధ్యేమార్గంగా హంగ్ వస్తుందని అందరూ ఫీలవుతున్నారు. టీవీకే, అన్నాడీఎంకే కూడా అదే నిర్ణయానికి వచ్చి తెర వెనుక చర్చలు ప్రారంభించాయి. ముఖ్యంగా అధికార డిఎంకె కూటమికి, అన్నాడీఎంకే కూటమికి మధ్య గట్టి పోటీ ఉండటంతో పాటు, తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం నిర్ణయాత్మక శక్తిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే , విజయ్ పార్టీ టీవీకే మధ్య తెరవెనుక రాయబారాలు మొదలైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం కోసం ఈ రెండు పార్టీలు చేతులు కలిపేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ గందరగోళంగా ఉన్నప్పటికీ, అన్నాడీఎంకే , టీవీకే కలిస్తే అధికారం చేపట్టేందుకు సరిపడా నంబర్స్ వస్తాయని ఆయా పార్టీల నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఫలితాల అనంతరం సంక్లిష్ట పరిస్థితి తలెత్తితే సమయం వృథా చేయకుండా వెంటనే కార్యాచరణలోకి దిగాలని ఇరు పార్టీల అగ్రనాయకత్వం భావిస్తోంది.ఈ పొత్తులో అత్యంత కీలకమైన అంశం ముఖ్యమంత్రి పదవి . విజయ్ తనను తాను సీఎం అభ్యర్థిగా ప్రకటించుకోగా, అన్నాడీఎంకే తరపున పళనిస్వామి రేసులో ఉన్నారు. ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి ఇరు పార్టీల మధ్య ఒక మధ్యేమార్గంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే, ఆ పార్టీకే సీఎం పదవి దక్కాలని, రెండో పెద్ద పార్టీకి డిప్యూటీ సీఎం పదవితో పాటు కీలక శాఖలు కేటాయించాలని ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారాన్ని పంచుకోవడం ద్వారా డిఎంకెను అడ్డుకోవచ్చనేది వీరి ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.ప్రస్తుతానికి ఇవన్నీ ప్రాథమిక చర్చలు , ఊహాగానాలే. మే 4న వెలువడే అసలు ఫలితాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమై హంగ్ ఏర్పడితే మాత్రం తమిళ రాజకీయం మలుపులు తిరగడం ఖాయం. ఒకవేళ టీవీకే ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లు సాధిస్తే విజయ్ సీఎం పదవికి పట్టుబట్టే అవకాశం ఉంది, అదే సమయంలో అన్నాడీఎంకే తన పాత వైభవాన్ని చాటుకుంటే పళనిస్వామి పట్టు సడలించేలా లేరు కౌంటింగ్ తర్వాత వచ్చే నంబర్ గేమ్ ఆధారంగానే తమిళనాడు తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది తేలనుంది.

# మౌనంగా ఓటర్లు....

కోల్ కత్తా, మే 1, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల చివరి దశ పోలింగ్ ముగిసిన అనంతరం పలు సంస్థలు ఎగ్జిట్ పోల్ అంచనాలను విడుదల చేశాయి. ఈ పోల్స్ ఎన్నికల ఫలితంపై భిన్నాభిప్రాయాలను వెల్లడించాయి. కొన్ని సర్వేలు పశ్చిమ్ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని అంచనా వేయగా.. మరికొన్ని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారాన్ని నిలబెట్టుకుంటుందని జోస్యం చెప్పారు. అయితే, ప్రముఖ సంస్థ మాత్రం ఇప్పటివరకు తన అంచనాలను వెల్లడించలేదు. తమకు తగినంత ప్రాతినిధ్య నమూనా లభించకపోవడంతో పశ్చిమ బెంగాల్‌కు సంబంధించిన ఎగ్జిట్ పోల్ డేటాను విడుదల చేయబోమని యాక్సిస్ మై ఇండియా ప్రకటించింది.ఎన్‌డీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో యాక్సిస్ మై ఇండియా సంస్థ వ్యవస్థాపకుడు ప్రదీప్ గుప్తా మాట్లాడుతూ.. తమ సర్వేకు ఓటర్లు స్పందించడం లేదని చెప్పారు. “ యాక్సిస్ మై ఇండియా అనుసరించే పద్ధతి ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడటం. మొదటి దశ తర్వాత మేము వారితో మాట్లాడటానికి ప్రయత్నించగా సుమారు 60-70 శాతం మంది మౌనంగా ఉన్నారు.. వారు అవును, కాదు అని చెప్పడానికి కూడా సిద్ధంగా లేరు” అని గుప్తా తెలిపారు.“ఎన్నికల నేపథ్యంలో ఎవరూ ఎవరితోనూ మాట్లాడటానికి సిద్ధంగా లేరు. కాబట్టి, మా నమూనా ప్రాతినిధ్యం వహించనంత కాలం 20-30 శాతం నమూనా ఆధారంగా ఏ సంఖ్యనైనా అంచనా వేయడం సరైనదని మేము భావించడం లేదు. దాని కోసం, మేము గురువారం మరోసారి ప్రయత్నిస్తాం.. బహుశా ఇప్పుడు ఎన్నికలు జరిగాయి కాబట్టి ప్రజలు మరింత ప్రశాంతంగా ఉంటారు” అని ఆయన అన్నారు. గురువారం కూడా బెంగాల్ ఎగ్జిట్ పోల్స్‌ను తాము విడుదల చేయడం లేదని గుప్తా ఉద్ఘాటించారు‘నాకు ఎలాంటి అభిప్రాయం లేదు.. ఎందుకంటే ఎవరూ మాట్లాడనప్పుడు నా పరిమితులు తొలగిపోతాయి’ అని గుప్తా అన్నారు. ‘ఉత్తమంగా ప్రయత్నించడం నా అలవాటు. మేము ఇన్ని రోజులుగా తీవ్రంగా ప్రయత్నించి, చెమటోడ్చాం... ఎంతో కాలంగా మేము కష్టపడుతూనే ఉన్నాం... ఇంతగా కృషిచేసిన తర్వాత కూడా మేము అంచనా వేయలేకపోతే మాకు నిరాశ కలిగిస్తుంది’ అని అన్నారు.మొత్తం 294 స్థానాలున్న పశ్చిమ్ బెంగాల్‌లో అధికారం చేపట్టాలంటే సాధారణ మెజార్టీ 148. ఈ మ్యాజిక్ ఫిగర్‌ను ఎవరు సాధిస్తారో మే 4న తేలిపోనుంది. రెండు దశల్లో జరిగిన బెంగాల్ ఎన్నికల్లో 92 శాతానికిపైగా పోలింగ్ నమోదయ్యింది. స్వాతంత్ర్యం తర్వాత ఆ రాష్ట్రంలో నమోదయిన అత్యధిక శాతం పోలింగ్ ఇదే. అయితే, కొన్ని సర్వేలు బీజేపీకి (ప్రజా పోల్ 178 నుంచి 208, మాట్రిజ్ పోల్ డైరీ 161 నుంచి 171), తృణమూల్ కాంగ్రెస్‌కు (జన్మత్ 195 నుంచి 205, పీపుల్స్ పల్స్ 177 నుంచి 187) అనుకూలంగా ఉంటాయని చెప్పాయి.

# వరంగల్ లో బీఆర్ఎస్ రైతు సభ..

హైదరాబాద్ మే 1, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ వరుసగా బహిరంగసభలు నిరవహించాలని అనుకుంటోంది. జీవన్ రెడ్డి చేరికసభ పార్టలో కొంత జోష్ నింపిందని అనుకుంటున్న ఆ పార్టీ హైకమాండ్ కొత్తగా వరంగల్ లో బహిరంగసభ నిర్వహించాలని ప్లాన్ చేసతోంది. దీనికి రైతు సభగా నామకరణం చేస్తున్నారు. రైతుల సమస్యలపై ఈ సభను నిర్వహిస్తారు. అయితే ఈ సభలకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్నది ఇంకా సస్పెన్స్ గానే ఉంది.తెలంగాణ రాజకీయాల్లో తిరిగి పుంజుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం సరికొత్త కార్యాచరణకు సిద్ధమవుతోంది. జగిత్యాల నేత జీవన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరడం.. ఆ సందర్భంగా నిర్వహించిన సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇదే ఊపును కొనసాగించేందుకు వరంగల్ వేదికగా భారీ రైతు బహిరంగ సభ నిర్వహించేందుకు గులాబీ దళం ప్లాన్ చేస్తోంది. ఈ సభ ద్వారా అటు రైతు సమస్యలను ఎండగట్టడంతో పాటు, ఇటు పార్టీ క్యాడర్‌లో భరోసా నింపాలని హైకమాండ్ భావిస్తోంది.వరంగల్ సభకు సంబంధించి ఇప్పుడు అందరి దృష్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుపైనే ఉంది. నేరుగా గ్రౌండ్ లోకి దిగే రాజకీయాలు ఆయన చేయరు. గతంలోనూ చేయలేదు కానీ ఇప్పుడు పార్టీ వ్యవహారాలను రోజువారీగా కూడా పట్టించుకోవడంలేదు. పూర్తిగా కేటీఆర్‌కే అప్పగించారు. ఇప్పుడు ఎన్నికల మూడ్ వస్తున్నందున రైతుల రుణమాఫీ, కరువు పరిస్థితులు , ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగాలని పార్టీ నేతలు కోరుతున్నారు. వరంగల్ వంటి కీలక ప్రాంతంలో కేసీఆర్ గళం విప్పితే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం మారుతుందని బీఆర్ఎస్ వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని ప్రధాన అజెండాగా మార్చుకోవాలని బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా అమలులో జాప్యం, పంట నష్టపరిహారం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. ఒకవేళ కేసీఆర్ ఈ సభకు హాజరైతే, ఆయన చేసే ప్రసంగం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి టానిక్ లా పనిచేస్తుందని ద్వితీయ శ్రేణి నాయకత్వం నమ్ముతోంది. ఇప్పటికే వరంగల్ చుట్టుపక్కల జిల్లాల నుంచి భారీగా జన సమీకరణ చేసేందుకు కసరత్తు మొదలైందికవిత పార్టీ నుంచి వచ్చే ముప్పు తగ్గించుకోవడానికి పార్టీ నుంచి వలసలను అడ్డుకోవడానికి కూడా ఇలాంటి భారీ సభలు అవసరమని గులాబీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పార్టీ ఇంకా బలంగానే ఉందని, కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని నిరూపించడమే ఈ సభ వెనుక ఉన్న మరో పరమార్థం. అయితే కేసీఆర్ ఎంత యాక్టివ్‌గా ఉంటే.. పార్టీ క్యాడర్‌లో అంత ఉత్సాహం వస్తుంది.

# సంజయ్ కపూర్ ఫ్యామిలీ
# రచ్చకెక్కిన ఆస్తుల వివాదం

ముంబై, మే 1, గత ఏడాది జూన్‌లో లండన్‌లో పోలో ఆడుతూ మరణించిన వ్యాపారవేత్త సంజయ్ కపూర్ రూ. 30,000 కోట్ల విలువైన వారసత్వ ఆస్తి వివాదంపై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు వెలువరించింది. వ్యాపారవేత్త సంజయ్ కపూర్ ఆస్తులను పరిరక్షించాలని ఆదేశించింది. రెండో భార్య నటి కరిష్మా కపూర్ సంతానం పిల్లలు కియాన్, సమైరా కపూర్‌లకు.. ఆయన మూడో భార్య ప్రియా సచ్‌దేవా కపూర్‌కు మధ్య వివాదం నెలకున్న నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ అయ్యాయి.

సంజయ్ కపూర్ పేరు మీద ఉన్న వీలునామాను ప్రియా కపూర్ ఫోర్జరీ చేశారని, అలాగే ఆస్తుల పూర్తి జాబితాను వెల్లడించలేదని కియాన్, సమైరా ఆరోపించారు. ఆ జాబితాలో పోలో కోసం ఉపయోగించే ఖరీదైన గుర్రాలు, రోలెక్స్ వంటి బ్రాండ్‌లకు చెందిన చేతి గడియారాలు లేవని వారు పేర్కొన్నారు.కపూర్ కుటుంబ ఆస్తులలో భాగమైన సంజయ్ కపూర్‌కు చెందిన అనేక స్థిరాస్తులు, విలువైన పెయింటింగ్‌లు ప్రియా కపూర్ కోర్టుకు సమర్పించిన జాబితాలో చేర్చలేదని కూడా ఆ పిల్లలు పేర్కొన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు.. సంజయ్ కపూర్ ఆస్తులను పరిరక్షించాలని, వాటిని దుర్వినియోగం చేయకూడదని ఆదేశించింది. అంతేకాదు, ప్రియా కపూర్ వాటిని అమ్మకుండా నిరోధిస్తూ మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బ్యాంకు ఖాతాల నిర్వహణను కూడా కోర్టు నిలిపివేసింది.అంతేకాదు, వీలునామాపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రియా కపూర్‌పై ఉందని కోర్టు స్పష్టం చేసింది. రెండో భార్య కరిష్మా కపూర్ పిల్లలు ఇప్పటికే కేసులో ప్రాథమిక ఆధారాలను అందించారని, ఒకవేళ ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండి, ఆ తర్వాత వీలునామా నకిలీదని తేలితే అది ‘అన్యాయం’ అవుతుందని కోర్టు తెలిపింది. ఇక, ప్రియా కపూర్, సంజయ్ కపూర్ తల్లి రాణి కపూర్, సోదరి మందిరా కపూర్‌ల మధ్య కూడా ఆస్తి వివాదం ఉన్న సంగతి తెలిసిందే.ఇక, 53 ఏళ్ల సంజయ్ కపూర్ గత ఏడాది జూన్ 12న లండన్‌లో పోలో ఆడుతూ మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణానికి గుండెపోటు కారణమని తొలుత పేర్కొన్నప్పటికీ, అనాఫిలాక్టిక్ షాక్ తగిలినట్లు కూడా నివేదికలు వచ్చాయి. దీని వెనుక కుట్ర ఉందని తల్లి రాణి కపూర్ అనుమానం వ్యక్తం చేశారు.

కానీ, గుండె జబ్బును కారణంగా చూపుతూ ఆయనది సహజ మరణమేనని బ్రిటిష్ వైద్య అధికారులు ధ్రువీకరించారు. అయితే, సంజయ్ మరణం తర్వాత ప్రియా సచదేవ్ కపూర్‌లో సోనా కామ్‌స్టార్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించడం వివాదాస్పదమైంది.

# బిస్వాంత్ శర్మని గాయపరిచిన ఘటన అదేనా

గౌహతి, మే 1, అస్సాం రాజకీయ ముఖచిత్రంపై హిమంత బిశ్వ శర్మ అనే పేరు ఇప్పుడు ఒక తిరుగులేని శక్తిగా మారింది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ అంచనాలు చూస్తుంటే, అస్సాంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి కోలుకోలేని దెబ్బ తిన్నట్లు కనిపిస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉండి, నేడు బీజేపీని వరుసగా మూడోసారి అధికారంలోకి తీసుకువస్తున్న హిమంత ప్రస్థానం భారత రాజకీయాల్లోనే ఒక అరుదైన అధ్యాయం.హిమంత బిశ్వ శర్మ రాజకీయ జీవితంలో 2015వ సంవత్సరం అత్యంత కీలకమైనది. కాంగ్రెస్ పార్టీలో ఉండగా అస్సాం సమస్యలపై చర్చించేందుకు రాహుల్ గాంధీని కలిసినప్పుడు .. రాహుల్ గాంధీ వారి మాటలు వినకుండా తన పెంపుడు కుక్క కి బిస్కెట్లు వేయడంలో నిమగ్నమయ్యారు. కుక్కలకు బిస్కెట్లు వేస్తున్న అదే ప్లేటులో ఉన్న బిస్కెట్లను అస్సాం నేతలకు కూడా ఆఫర్ చేశారు. ఇది హిమంత ఆత్మాభిమానాన్ని దెబ్బతీసింది. దెబ్బతిన్న ఆ క్షణమే కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన ఆయన, ఈరోజు అస్సాంలో కాంగ్రెస్ ఉనికినే ప్రశ్నార్థకం చేశారు.తాజా ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, అస్సాంలోని 126 స్థానాలకు గాను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి 88 నుండి 100 వరకు స్థానాలు లభించే అవకాశం ఉంది. ఒక్కటంటే ఒక్కటి కూడా కాంగ్రెస్ కూటమి గెలుస్తుందని అంచనా వేయలేదు. సర్వే సంస్థలన్నీ హిమంత బిశ్వ శర్మ మేజిక్‌ను ధ్రువీకరిస్తున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కేవలం 25-35 స్థానాలకే పరిమితం కాబోతోందని అంచనా. మ్యాజిక్ ఫిగర్ 64ను బీజేపీ కూటమి సునాయాసంగా దాటడమే కాకుండా, దాదాపు మూడింట రెండు వంతుల మెజారిటీ దిశగా దూసుకుపోతోంది.హిమంత బిశ్వ శర్మ కేవలం ముఖ్యమంత్రిగానే కాకుండా, పార్టీకి ఒక ప్రధాన వ్యూహకర్తగా మారారు. అస్సాం గుర్తింపు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను మేళవించి ఆయన వేసిన వ్యూహాలు ప్రతిపక్షాల దగ్గర సమాధానం లేకుండా చేశాయి. పదేళ్ల నుంచి సీఎంగా ఉన్నా ఇప్పటికీ అధికార వ్యతిరేకత రాలేదు. మహిళలు, యువత మద్దతు హిమంతకే ఉండటం బీజేపీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. రాహుల్ గాంధీ కుక్క బిస్కెట్ల వ్యవహారాన్ని ప్రతి ఎన్నికలోనూ గుర్తు చేస్తూ, తన ఆత్మాభిమానాన్ని అస్సాం ఆత్మాభిమానంగా మార్చడంలో ఆయన సక్సెస్ అయ్యారు.ఒకప్పుడు అస్సాంను ఏకధాటిగా పాలించిన కాంగ్రెస్, ఇప్పుడు గౌరవ్ గొగోయ్ వంటి యువ నాయకత్వం ఉన్నప్పటికీ హిమంత ధాటికి నిలవలేకపోయింది. ముస్లిం ఓట్ల చీలిక, సరైన వ్యూహం లేకపోవడం కాంగ్రెస్‌ను ముంచేశాయి. ఎగ్జిట్ పోల్స్ నిజమైతే, అస్సాం మట్టిలో పుట్టి, అవమానాన్ని ఎదుర్కొని ..దానికి ప్రతీకారంగా కాంగ్రెస్ పార్టీని బొందపెడుతున్న నేతగా ఆయన గుర్తింపు సాధించుకుంటారు.

# రద్దీకి తగ్గట్టుగా పెరగని జనరల్ బోగీలు

హైదరాబాద్ ,మే1, వేసవి సెలవుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వేలో జనరల్ భోగీల సంఖ్య పెంచకపోవడంతో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు రైలు ప్రయాణంలో నరకం చూస్తున్నారు. రైల్వే బోర్డు కేవలం ఆదాయం పెంచుకోవడంపై చూపుతున్న శ్రద్ధ, సామాన్య ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సెలవుల రద్దీ కారణంగా ప్రస్తుతం జనరల్ భోగీల సామర్థ్యానికి రెండు, మూడు రెట్లు అధికంగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. కూర్చోవడం మాట పక్కన పెడితే, కనీసం నిలబడటానికి కూడా చోటు లేని పరిస్థితి నెలకొంది. నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ అయిన కాచిగూడ నుంచి నిత్యం 100కు పైగా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.సాధారణ రోజుల్లో 55 వేల మంది ప్రయాణించగా, సెలవు దినాల్లో ఈ సంఖ్య 65 వేలు దాటుతోంది. రైల్వే అధికారులు ఏసీ, రిజర్వేషన్ భోగీల సంఖ్యను పెంచుతూ, జనరల్ భోగీలను తగ్గిస్తున్నారు. రిజర్వేషన్ దొరకని వారు తప్పనిసరి పరిస్థితుల్లో జనరల్ కోచ్‌లను ఆశ్రయించి ఇక్కట్లు పడుతున్నారు.

కోచ్‌ల వివరాలు ..

కాచిగూడ ? బెంగళూరు (అశోకపురం): రిజర్వేషన్ భోగీలు 16 ఉంటే, జనరల్ భోగీలు కేవలం 4 మాత్రమే ఉన్నాయి.

కాచిగూడ ? చెన్నై (చెంగల్పట్టు): రిజర్వేషన్ భోగీలు 18 ఉంటే, జనరల్ భోగీలు కేవలం 2 మాత్రమే ఉన్నాయి.

ఆర్టీసీ బస్సులతో పోలిస్తే జనరల్ టికెట్ ధరలు తక్కువగా ఉండటంతో పేదవారు వీటికే ప్రాధాన్యత ఇస్తారు. రైల్వే ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి, రద్దీకి అనుగుణంగా అదనపు జనరల్ భోగీలను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నష్టనివారణ చర్యల్లో మంగ్లీ



హైదరాబాద్ ,మే1, సింగర్ మంగ్లీ ఆరోపణలు ఎదుర్కొంటున్న మైక్రో ఫైనాన్స్ స్కామ్ కేసు ప్రకంపనలు రేపుతూనే ఉంది. బాధితులు రోడ్డెక్కుతుండటం, బాధితుల తరపున గిరిజన సంఘాల నేతలు పోరాటం చేస్తుండటం మరింత హీట్ పెంచుతోంది. అయితే.. తనపై వస్తున్న ఆరోపణలపై మంగ్లీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. మైక్రో ఫైనాన్స్ బాధితులకు అన్యాయం జరిగిందన్న మంగ్లీ..బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని ప్రకటించారు. కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారని.. ఈ ఆర్థిక మోసంలో తనకుఎ ఎలాంటి ప్రమేయం లేదని చెప్పుకొచ్చారు.. ఈ సమయంలోనే.. తనపై పెట్టిన కేసుపై మరోసారి మంగ్లీ స్పందించారు. రమావత్ మధుపై విరుచుకుపడిన సింగర్ మంగ్లీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దుర్మార్గుడు అని తెలియక మాట్లాడిన పాపానికి.. పట్టుబడితే నా బ్యాండ్‌తో కలిసి ఇంటికెళ్లి భోజనం చేశానన్నారు. ఒకపూట భోజనం చేసిన పాపానికి క్షోభ అనుభవిస్తున్నా.. అంటూ పేర్కొన్నారు.కొందరు కావాలనే ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారని మంగ్లీ పేర్కొన్నారు. ఏ ఆధారాలు లేకుండా తన చుట్టూ కుట్రలు పన్నుతున్నారని.. రమావత్ మధు చేసిన మోసాల్లో తనకు 1శాతంకూడా సంబంధం లేదన్నారు. ప్రజల్ని మోసం చేసి రక్తపు కూడు తినే మనిషిని కాదన్నారు. తన కుటుంబ సభ్యులకూ ఈ మోసంతో సంబంధం లేదన్నారు. బండి శివ పేరుని తన తమ్ముడు శివచౌహాన్‌గా ప్రచారం చేస్తున్నారన్నారు. పదే పదే అబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలనుకుంటున్నారని.. తాను.. తన కుటుంబ సభ్యులు ఎక్కడికీ పారిపోలేదని పేర్కొన్నారు. అంతిమంగా నిజమే గెలుస్తుంది అంటూ మంగ్లీ నోట్ విడుదల చేశారు.

ఇటీవల ఈ ఫ్రాడ్ కేసు బాధితుడు నల్గొండ జిల్లా పెద్దవూరకు చెందిన పాల్తి రమేష్ అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో మంగ్లీ నోట్ విడుదల చేసింది. రమావత్ మధు బాధితుడిగా అభివర్ణిస్తూ మంగ్లీ తాను విడుదల చేసి నోట్‌లో రాసుకొచ్చింది. ఆయన మృతి బాధాకరమని చెబుతోంది మంగ్లీమరోవైపు మైక్రో ఫైనాన్స్ స్కామ్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు మంగ్లీ సోదరుడు శివ చౌహాన్.. మంగ్లీపై కుట్రపూరితంగానే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అడ్వొకేట్ సుబ్బారావు ఆరోపణలు నిరాధారమన్నారు. ఈ కేసులో వాస్తవాలు ఏంటనేది పోలీసు విచారణలో తేలుతాయన్నారు. తమపై నిరాధార ఆరోపణలు చేసిన వాళ్లకు చట్టపరంగానే సమాధానమిస్తామని అంటున్నారు మంగ్లీ సోదరుడు శివ చౌహాన్..

# అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించిన మంత్రి మండిపల్లి

రాయచోటి లక్కిరెడ్డిపల్లి టౌన్ ఫైర్ స్టేషన్లో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక వాహనాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ అగ్నిమాపక వాహనం ద్వారా సేవలు మరింత వేగంగా, సమర్థవంతంగా అందుతాయని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత బలోపేతం అవుతాయని, అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# మే నెలలో ఎండలు, వడగాల్పుల తీవ్రత భారత వాతావరణ శాఖ వెల్లడి



న్యూ ఢిల్లీ మే 1 :మే నెలలో నమోదయ్యే ఉష్ణగ్రతలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక విషయాలను వెల్లడించింది. ఈ నెలలో ఎండలు, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర హెచ్చరించారు. సాధారణంగానే మే నెలలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. అయితే, ఈ ఏడాది కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో వడగాల్పుల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని మృత్యుంజయ్ తెలిపారు.

ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని దిగువ ప్రాంతాల్లో ఎండల తీవ్రత పెరుగుతుంది ఐఎండీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సముద్రపు తేమతో కూడిన వేడి గాలి ఎక్కువగా ఉక్కపోత ఉండొచ్చని చెప్పింది. గుజరాత్, మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటే అవకాశం ఉందని వివరించింది.

ఈసారి మే నెలలో పగటి పూట మాత్రమే కాదు, రాత్రి సమయాల్లో కూడా వేడి ఎక్కువగా ఉంటుందని ఐఎండీ వెల్లడించింది. దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు (రాత్రి వేళలు) సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని చెప్పింది. దీనివల్ల రాత్రిపూట కూడా ఉక్కపోత అధికంగా ఉంటుందని వెల్లడించింది. పంజాబ్, రాజస్థాన్?లోని కొంత భాగం, మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా లేదా అంతకంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.

ఇదే సమయంలో నైరుతి రుతుపవనాలపై కూడా ఐఎండీ చల్లటి కబురు అందించింది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని, మే 14 నుంచి 16వ తేదీ మధ్యలో రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవులను తాకే అవకాశం ఉందని చెప్పింది. ఇది సాధారణ సమయం కంటే కొంచెం ముందే కావడం గమనార్హం. దీంతో మే నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ భారతంలో మంచి వర్షాలు కురిసినప్పటికీ, ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది.

# లేబర్ కోసం అడ్డాలు

విజయవాడ, మే 1, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కార్మికుల పాత్రను గుర్తిస్తూ, వారి సంక్షేమం కోసం దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక లేబర్ అడ్డాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రకటన చేశారు. మే డేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందించారు. ఈ లేబర్ అడ్డాలు కేవలం కార్మికులు వేచి చూసే కేంద్రాలు మాత్రమే కాకుండా, పని లేని రోజుల్లో వారి నైపుణ్యాన్ని పెంచే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు గా మారుతాయని ఆయన స్పష్టం చేశారు. తొలి దశలో అమరావతితో సహా 15 ప్రధాన నగరాల్లో వీటిని నిర్మిస్తామని, కార్మికులకు అత్యాధునిక పనిముట్లతో పాటు ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి పునర్ వైభవం తెచ్చే క్రమంలో కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి కాలపరిమితిని విధించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కృష్ణా జిల్లా ముఖచిత్రాన్ని మార్చే బందరు పోర్టు పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికే పూర్తి చేయాలన్న లక్ష్యంతో శరవేగంగా పనులు సాగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌వే, బీచ్ రోడ్డు విస్తరణ వంటి పనుల ద్వారా ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.విపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ సీఎం, వైసీపీని గొడ్డలి పార్టీ గా అభివర్ణించారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చివేసిన సంస్కృతి వారిదని, కానీ తమ కూటమి ప్రభుత్వం విధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తోందని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేస్తూ, సంక్షేమం కోసం ప్రతీ నెలా రూ.2,721 కోట్ల పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, ఇది దేశంలోనే రికార్డు అని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజల సహకారమే తమకు శ్రీరామరక్ష అని ఆయన వ్యాఖ్యానించారు.విద్యా మరియు పంచాయతీరాజ్ వ్యవస్థల్లో వచ్చిన మార్పులను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. మంత్రి లోకేష్ తీసుకొచ్చిన సంస్కరణల వల్లే పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని ప్రశంసించారు. కార్మికుల పిల్లలు కూడా రేపు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని చెబుతూ, శ్రమశక్తి పురస్కారాలను అందజేసి కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేల పనితీరుపై నేరుగా ప్రజల నుంచే ఫీడ్‌బ్యాక్ తీసుకుంటానని చెప్పడం ద్వారా ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనాన్ని పెంచేలా సీఎం గట్టి సంకేతాలిచ్చారు.

# దోపిడీ రహిత కార్మిక రాజ్య స్థాపన జరగాలి

## 140 మేడే కార్యక్రమంలో ,ఐ ఎఫ్ టి యు నాయకుడు మల్లేపల్లి ప్రభాకర్

పటాన్ చేరు, మే 1 140మేడే సందర్భంగా సంగారెడ్డి,పటాన్ చేరు,నర్సాపూర్,పట్టణంలో జరిగిన మే డే కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ, ఎమ్, ఎల్, రామచంద్రన్ పార్టీ జాతీయ కార్యదర్శి ×ఖీఖ నాయకుడు మల్లేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ , సనాతన ధర్మ స్థాపన పేరుతో శ్రామిక శ్రేణులను కుల,మత, ప్రాంతల పేరున విడగొట్టి ఒక భయానక శ్రామిక వ్యతిరేక పాసిస్తూ మనువాద రాజ్య స్థాపనకు కంకణం కట్టుకుని బీజేపీ,=ూూ, మనువాద, బ్రాహ్మణీయ శక్తులు పనిచేస్తున్నాయని మండి పడ్డారు, ఇటు వంటి ప్రమాదకర స్థితిలో శ్రామిక వర్గం ఈ మేడే సందర్భంగా సముస్తాగత ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు, మాస్ శ్రామిక సంఘటన,సశీగిభవం ,నూతన కార్మిక చట్టాలు రద్దు అయ్యే వరకు పట్టువదలని ఐక్య పోరాటాలు,కనీస వేతనాలపెంపు,ఉద్యోగ భద్రత,ఉచిత విద్యా,ఆరోగ్య విధానం,కల్పెంచేవరకు ,క్రియాశీల పోరాటాలు నిర్వహించడం,







దేశంలో శ్రామిక, కార్మిక, సంఘాల పై ఈ బాధ్యత ఉంది , నేడు దేశంలో జరుగుతున్న కార్మిక హక్కుల హననం, కార్మిక చట్టాల రద్దు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ, పరిశ్రేమంలలో కార్మికుల తొలగింపు ,దేశ సహజ వనరులు కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ సర్కార్

రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరకు ల ధరలు,నిరుద్యోగం, సర్ ఛార్జీ ల పేరుతో అధిక విద్యుత్ బార న్నీ మోపుట,ఉద్యోగ భద్రత, ఉపాధి కోసం, శ్రేమకు తగ్గ పలితం కోసం అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడాలని 140వ మేడే పిలుపు నిస్తుదన్నారు

ఈ కార్యక్రమంలో పార్టీ నర్సాపూర్, సంగారెడ్డి,పటాన్ చేరు, బాధ్యులు, సంగన్న సుజాత రవికాంత్ కుమార్,సంపంగి పద్మక్క,రాంరెడ్డి , తదితరులు పాల్గొన్నారు

# చిలుకు స్వామిని శ్రమశక్తి పురస్కారం తో సన్మానించిన మంత్రి గడ్డం వివేక్



హైద్రాబాద్ మే 1():మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రమశక్తి పురస్కారాలలో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోపరేటివ్ సోసైటీ అధ్యక్షునిగా సేవలు అందజేస్తున్న చిలుకు స్వామి ని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రధానము జరిగింది.

ఆలేరు మండలం షారాజిపేట గ్రామ నివాసి అయిన స్వామి ఒకవైపు రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రామంలో ఎయిడ్స్ పట్ల అవగాహన రక్తదానము శ్రమదానము శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ యువకులను

సికింద్రాబాద్ రైల్వే కార్మికులను సమాజ సేవ పట్ల చైతన్య పరుస్తున్నారు. వీరిసేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డుకు ఎంపిక చేసింది. చిలుక స్వామికి ఈ గౌరవము లభించడం పట్ల పలువురు రైల్వే ఉద్యోగులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేశారు. తన ఆ శ్రమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పురస్కారంతో సన్మానించడం పట్ల డాక్టర్ చిలుకు స్వామి ప్రభుత్వానికి రైల్వే ఉద్యోగ సంఘాలకు కృతజ్ఞతలు తెలియజేశారు

# పిల్లల కోసం సర్దుకుపోతా, టెకీ సీతారాం తండ్రి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 1, తన కొడుకు మరణానికి అతడి భార్యకు వేరే వ్యక్తులతో సంబంధాలు ఉండటమే కారణమని టెకీ సీతారాం తండ్రి ఆరోపించారు. సీతారాం భార్య బాయ్ ఫ్రెండ్‌తో చనువుగా ఉండగా వీడియోలు తీసుకుందని.. ఆ వీడియోలను బాయ్ ఫ్రెండ్‌కు పంపించి, అతడితో సోషల్ మీడియాలో పెట్టించిందని ఆయన ఆరోపించారు. తన కొడుకు పెన్ డ్రైవ్‌లో వీడియోలను దాచాడని ఆయన తెలిపారు. వెంకటేశ్వర రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు సీతారాం భార్యతోపాటు మరో వ్యక్తి అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సీతారాం రెడ్డి హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. సీతారాం సూసైడ్ నోట్‌లో రాసిన విషయాలు విస్మయం గొలుపుతున్నాయి. సీతారాం మరణం గురించి ఆయన తండ్రి వెంకటేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కోడలికి వేరే వ్యక్తులతో సంబంధం ఉండటంతోనే తన కొడుకు బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆయన వాపోయారు. తాము బతికి ఉన్న చనిపోయినట్లేనని తన బాధను వ్యక్తం చేశారు."బాయ్‌ఫ్రెండ్‌తో చనువుగా మెలుగుతున్న సమయంలో ఆ అమ్మాయి వీడియో తీసుకుంది. ఆ వీడియోను బాయ్‌ఫ్రెండ్‌కు ఫార్వార్డ్ చేసి సోషల్ మీడియాలో పెట్టించింది. ఈ విషయం నాకు రెండు రోజుల తర్వాత మా వియ్యంకుడి వాళ్ల అన్నయ్య చెప్పారు. నా కొడుకు మాత్రం మాతో ఈ విషయం చెప్పలేదు. ఆ తర్వాత ఆ అమ్మాయిని వాళ్ల వాళ్లు తీసుకెళ్లారు. మా అబ్బాయి మా దగ్గరికి (మార్కాపురం) వచ్చేశాడు. ఇది జరిగిన నెల రోజుల తర్వాత మాట్లాడుకుందాం అని అమ్మాయి తరఫు వాళ్లు ఫోన్ చేశారు. దీంతో మార్కాపురం రమ్మని చెప్పాను. 'మా అమ్మాయి తప్పు చేసింది, అవతలి వ్యక్తులను (బాయ్ ఫ్రెండ్‌లను) వదిలిపెట్టబోమని' వారు మాతో చెప్పారు. విడాకులు కావాలని మేం అడగ్గా.. ఇక మీదట మా అమ్మాయి పొరపాటు చేయదని ఆమె తండ్రి, పెదనాన్న హామీ ఇచ్చారు. మా అమ్మాయికి సెల్‌ఫోన్ ఇవ్వం, ఓ మూలన పడి ఉంటుందన్నారు. అయినా సరే కుదరదని మేం చెప్పాం. దీంతో వాళ్లు వెళ్లిపోయారు" అని సీతారాం తండ్రి వెంకటేశ్వర రెడ్డి చెప్పారు.'మా అబ్బాయి 70 రోజులపాటు మార్కాపురంలో మాతోనే ఉన్నాడు. నెల రోజులు పోయాక.. అమ్మాయి తరఫు వాళ్లు మళ్లీ మాతో టచ్‌లోకి వచ్చారు. ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు కాబట్టి.. తన భార్యతో సర్దుకుపోతానని నా కొడుకు చెప్పాడు. తనతో కలిసి ఉండటం నాకు ఇష్టం లేదని వాడితో నేను చెప్పాను. అయినా సరే నా కర్మ ఎలా ఉంటే అలా జరుగుతుందని వెళ్లిపోయాడు. తన భార్య ప్రయివేట్ వీడియోలు చూసిన తర్వాత కూడా నా కొడుకు ఐదు నెలలు బతికాడంటే, అతడికి ఎంతో ధైర్యం ఉంది. నా కొడుకు మాత్రమే చనిపోలేదు. బతికి ఉన్నా మేం చనిపోయినట్లే. నా కొడుకు ఖననం సమయంలో వాడి పిల్లలను అమ్మాయి తరఫు వారు శ్మశానానికి తీసుకొచ్చి, అట్నుంచి అటే తీసుకెళ్లారు. తన భార్య వీడియోలు, ఇతర ఆధారాలను మా అబ్బాయి పెన్‌డ్రైవ్‌లో ఉంచి నాకు పంపించాడు" అని సీతారాం రెడ్డి తండ్రి తెలిపారు. తన కొడుకు అత్తామామ, బామ్మర్ది, సీతారాం టీమ్ లీడర్ కలిసి సాక్ష్యాలను మాయం చేసే ప్రయత్నం చేశారని వెంకటేశ్వర రెడ్డి ఆరోపించారు.జనవరి 24న సీతారాం బయటకు వెళ్లినప్పుడు అతడి భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది, మళ్లీ తిరిగి రాలేదు. దీంతో సీతారాం అదే రోజు బాచుపల్లి పోలీసు స్టేషన్లో తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు.ఫిబ్రవరి 8న సీతారాం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి వాట్సాప్ స్టేటస్ చూసిన బంధువులు హుస్సేన్ సాగర్, పరిసర ప్రాంతాల్లో వెతికారు. మరుసటి రోజు హుస్సేన్ సాగర్ అతడి మృతదేహం లభ్యమైంది. తన కొడుకు ఆత్మహత్య చేసుకోవడానికి అతడి భార్యే కారణమని సీతారాం తండ్రి వెంకటేశ్వర రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.'2025 సెప్టెంబర్ 19న ఇన్‌స్టాగ్రామ్‌లో వెంకట రమణా రెడ్డి పోస్టు చేసిన ప్రైవేట్ వీడియోలను చూశాక.. తన భార్యకు అతడితో ఎఫైర్ ఉందని నా కొడుక్కి తెలిసింది' అని వెంకటేశ్వర రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో వెంకట రమణా రెడ్డిపై సీతారాం, ఆయన భార్య శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. అతణ్ని అరెస్ట్ చేశారని బాచుపల్లి పోలీసులు తెలపడం గమనార్హం. ఆ తర్వాత సీతారాం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. పెద్దలు నచ్చజెప్పడంతో 2025 నవంబర్‌లో తిరిగి భర్తతో కలిసి ఉండటానికి వచ్చింది. కానీ తర్వాత ఆమె ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోవడం సీతారాంను బాధించింది. 'నా కోడలు, వెంకట రమణా రెడ్డి సహా, ఇతరుల ప్రవర్తన నచ్చకపోవడంతో నా కొడుకు హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు' అని వెంకటేశ్వర రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.వెంకటేశ్వర రెడ్డి ఫిర్యాదుతో లేక్ పోలీసులు ఫిబ్రవరి 9న బీఎన్ఎస్‌లోని సెక్షన్ 108 కింద కేసు నమోదు చేశారు. తర్వాత దాన్ని బాచుపల్లి పోలీసు స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. మార్చి నెలలో బాచుపల్లి పోలీసులు అదే సెక్షన్ కింద కేసును తిరిగి నమోదు చేశారు. సీతారాం భార్యతోపాటు వెంకట రమణారెడ్డిని ఏప్రిల్ 21న బాచుపల్లిలో అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ సి.సతీష్ కుమార్ తెలిపారు.

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు శ్రీదేవికి పలువురి అభినందనలు

విజయనగరం గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవిని పలువురు అభినందించారు. పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆమె, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యర్థులను అభినందిచిన కలెక్టర్

బాపట్ల జిల్లా, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అభినందించారు.ఈ మేరకూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉపాద్యాయులతోసమావేశమయూరు.విద్యార్థులకుబోదనఅందించిమెరుగైనఫలితాలను సాదించడంలోకృషిచేసినఉపాద్యాయులను అభినందించారు.

# జిల్లా సాండ్ కమిటీ సమావేశం

## నూతన ఇసుక రీచ్ లపై మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మే - 01 (ప్రజాబలం ప్రతినిధి)**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర నిర్మాణాలు స్థానిక అవసరాల కోసం గుర్తించిన నూతన ఇసుక రీచ్ లపై సమావేశం నిర్వహించారు.జిల్లాలో నూతన ఇసుక రీచ్ ల కోసం వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పలు ఇసుక రీచ్ లు పరిశీలించగా.. దానిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, వ్యవసాయ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ (డీ ఎల్ ఎస్ సీ) సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, నీటి పారుదల శాఖ, భూగర్భ జల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# సమాజ నిర్మాణానికి కార్మికులే బలం

## కార్మిక హక్కుల పరిరక్షణకు కట్టుబాటు

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 1:**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించారు. సమాజ నిర్మాణంలో కార్మికుల అపారమైన సేవలను స్మరించుకుంటూ, వారి కృషికి గౌరవం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్., ఈ సందర్భంగా కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ కూడా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పనివాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం, కార్మికుల జీవిత స్థితిగతులను మెరుగుపరచడం అత్యంత ముఖ్యమని అన్నారు.



ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీ అంజనేయులు, ఈఎస్ఐ విభాగానికి చెందిన డా. కనక దుర్గాదేవి, ఐటీఐ మెడ్చల్ ప్రిన్సిపాల్ శ్రీ హనుమా నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ మనోహర్ రెడ్డి ని ప్రశంసిస్తూ సత్కరించారు. అదనంగా, బాల కార్మికత్వం నుండి రక్షించబడిన మరియు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనా ను "బెస్ట్ చైల్డ్ సర్వైవర్"గా గుర్తించి సత్కరించారు. ఆమె పట్టుదల మరియు విద్యపై ఆసక్తిని అధికారులు అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్రీ లక్ష్మీపతి కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ శ్రీమతి రాధిక, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు శ్రీ సాయి సుమన్ పి. మరియు అంజనేయులు కార్మికులకు కొత్త కార్మిక చట్టాలు (లేబర్ కోడ్స్) మరియు ఉద్యోగుల హక్కుల గురించి వివరణ ఇచ్చారు. వారు కార్మికులు తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జిల్లాలో కార్మికులకు అవగాహన కల్పించేందుకు మే 02 నుండి మే 10 వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడుతుంది.

# బాలల ఆరోగ్యానికి బాల భరోసా

## మల్కాజిగిరిలో స్క్రీనింగ్ సెంటర్ ప్రారంభం




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 1:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో ప్రజా ప్రభుత్వం కార్యక్రమం మరియు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 01-మే-2026 రోజున కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ హాస్పిటల్ మల్కాజిగిరి లో గల బాల భరోసా స్క్రీనింగ్ సెంటర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మీదుగా ప్రారంభించారు. గారు మాట్లాడుతూ, 0-5 సంవత్సరాల పిల్లలకు పెరుగుదల లోపాలు మూగ, చెవిటి, మాటలు రాకపోవడం వంటి వైకల్యాల గుర్తింపు బాల భరోసా ద్వారా మెడికల్ సహాయం అందిస్తున్నట్లు,చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన "బాల భరోసా" పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలు అవుతోంది. ఈ పథకం కింద ఐదేళ్లలోపు పిల్లలకు ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైతే వారిని ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ప్రత్యేక వైద్య బృందాలు పిల్లల్లో న్యూరో డెవలప్మెంట్ సమస్యలు, వికలాంగత లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నాయి. పిల్లల ఆరోగ్యం మన బాధ్యత వారి భవిష్యత్తు మనపై ఆధారపడి ఉందని తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య



బృందాలు ఏర్పాటు చేసి, పిల్లలకు అవసరమైన పరీక్షలు, మందులు, శస్త్రచికిత్సలు ఉచితంగా అందిస్తున్నారు. ఈ పథకం కింద చిన్నారులకు న్యూరో డెవలప్మెంట్ సమస్యలు, వికలాంగత లక్షణాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడి, భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైతే వారిని ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ప్రత్యేక వైద్య బృందాలు పిల్లల్లో న్యూరో డెవలప్మెంట్ సమస్యలు, వికలాంగత లక్షణాలను ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తున్నాయి అని తెలియజేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ రాధా మాట్లాడుతూ, పిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తామని,పిల్లలు ఆరోగ్యంగా, సురక్షితంగా, విద్యతో ముందుకు సాగేందుకు బలమైన ఆధారం అందిస్తుంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమా గౌరీ మాట్లాడుతూ, పిల్లలకు

పోషకాహారం అందించటం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, పిల్లల సంక్షేమం, భద్రత, మరియు అభివృద్ధి కోసం రూపొందించిన ముఖ్యమైన ప్రభుత్వ పథకం, బాల భరోసా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి, సివిల్ సర్జన్ ఆర్ఎంవో శోభ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లావణ్య , అల్వాల్ సిడిపిఓ స్వాతి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ తిరుమల దేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ రహీం,ఆశా వర్కర్స్ , ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్, తల్లులు పిల్లలు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "మేడే" స్ఫూర్తితో ఊరి బడి కోసం ఉద్యమిస్తాం.

## -యుటిఎఫ్ నేతలు ఎస్.ఓబుల్ రెడ్డి, కె.సుధాకర్.

## -బద్వేలు లో ఘనంగా "మేడే" వేడుకలు.

బద్వేలు ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఊరి బడిని కాపాడుకునేందుకు "మేడే" స్ఫూర్తితో ఉద్యమిస్తామని యుటిఎఫ్ కడప జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం 136 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేలు లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యుటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్.ఓబుల్ రెడ్డి, కె.సుధాకర్ లు మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమక్రమంగా తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని గందరగోళపరుస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయకపోగా, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో 117 ను రద్దు చేస్తామన్న కూటమి ప్రభుత్వ పెద్దలు, ఇచ్చిన మాటకు కట్టుబడి బేషరతుగా 117 జీవోను రద్దు చేయడంలో విఫలం చెందారన్నారు. 117 జీవోను పాక్షికంగా రద్దుచేసి గత పాలకుల విధానాలనే కొనసాగిస్తున్నారన్నారు. పాలకుల వైఖరి చూస్తే ఊరి బడిని ఊరికి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు ఊరి బడి లేకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్య దూరమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు విద్యను దూరం చేసే సంస్కరణలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోలేదని, గత పిఆర్సీ, బకాయిలతో పాటు, డిఎ, సరెండర్ లీవ్ లతో కలిసి ఇంకా 25వేల కోట్ల బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ను ప్రకటించి, చెల్లింపులకు చర్యలను చేపట్టాలన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం సైతం ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ టి.శివప్రసాద్, జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.చంద్ర శేఖర్, పాలా శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి, డి.కొండయ్య, ఆర్.వెంకట రమణ, ఎస్.ప్రసాద్, ఎన్.కొండయ్య, ప్రభాకర్ రాజు, ఎన్.దస్తగిరి, కె.శ్రీనివాసులు, డేవిడ్ , శ్రీరాములు, అన్వర్ భాష, గోపవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సత్యానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి ఖర్చు పెట్టి...

## ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వను,కోర్టులో అషురెడ్డి

హైదరాబాద్, మే 1, ఎన్నారై వేసిన కేసుతో అషూ రెడ్డి పేరు గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో, మీడియాలో ఎంతలా చక్కర్లు కొడుతోందో అందరికీ తెలిసిందే. తనను మోసం చేసి 9.3 కోట్లు కాజేసిందంటూ ఎన్నారై పెట్టిన కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. అవన్నీ అవాస్తవాలు అని, తన మీద తప్పుడు వార్తలు రాసే వారిని ఉపేక్షించబోనని, లీగల్గా చర్యలు తీసుకుంటాను అని అషూ రెడ్డి ఇన్ స్టాలో పోస్ట్ వేసింది. తాజాగా అషూ తన వాదనల్ని హైకోర్టులో వినిపించినట్టుగా సమాచారం.ఇద్దరి మధ్య పెళ్లికి గానీ, ఈ లెక్కలకు గానీ సంబంధించిన రాతపూర్వక అగ్రిమెంట్స్ ఎలాంటివీ లేవని, ఆయన ఇష్టపూర్వకంగానే ఆ ఖర్చులన్నీ చేశారని అషూ రెడ్డి తన వాదనల్ని వినిపించినట్టుగా తెలుస్తోంది. ఇందులో ఎలాంటి బలవంతం లేదని చెప్పిందట. తనను, తన కుటుంబాన్ని పెళ్లికి ఒప్పించే క్రమంలోనే, తన కుటుంబాన్ని మచ్చిక చేసుకునేందుకే అవన్నీ ఖర్చు పెట్టాడని అషూ రెడ్డి పేర్కొందట.అతను తన వ్యక్తిగత నిర్ణయం మేరకు చేసిన ఖర్చులకు తాను ఎలాంటి బాధ్యత వహించబోనని, తనకు వాటితో సంబంధం లేదని అషూ రెడ్డి చెప్పుకొచ్చిందట. సీసీఎస్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్లో ఎలాంటి వాస్తవాలు లేవని, అందుకే ఆ కేసుని కొట్టేయాలని కోర్టులో ఆమె అభ్యర్థించినట్టుగా సమాచారం. ఈ కేసుని, అషూ వాదనల్ని విన్న కోర్టు.. ఈ కేసులోని లోటుపాట్లను పరిశీలించేందుకు సిద్ధమైంది. అషూ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటీషన్పై పూర్తి వివరాల్ని సమర్పించాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వ కౌన్సిల్ను న్యాయస్థానం ఆదేశించింది.మరి ఈ కేసులో మున్ముందు ఎలాంటి వాదనలు వినాల్సి వస్తుందో.. చివరకు న్యాయం ఎవరి వైపు ఉందో.. తీర్పు ఎలా వస్తుందో చూడాలి. మొత్తానికి ఈ వ్యవహారంతో అషూ రెడ్డి మరోసారి ట్రెండింగ్లోకి వచ్చింది. మొన్నటి వరకు ఇన్ స్టా సబ్ స్క్రిప్షన్తో అషూ రెడ్డి నెట్టింట్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఇలా ఈ కేసుతో మరోసారి ట్రెండ్ అవుతోంది.

# కలెక్టరేట్లో ఘనంగా మేడే ఉత్సవాలు.

# అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 01 ములుగు**శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మే డే వేడుకలలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,
జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉద్యోగ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఉద్యోగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నదని అన్నారు.



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్మికుల సంక్షేమంలో భాగంగా మే డేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
కార్మికుల దినోత్సవం ప్రతి కార్మికుడు గర్వపడవలసిన రోజు అని, జిల్లాలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 2వ తేదీ నుండి 10వ తేదీ వరకు మే డే వార్షికోత్సవంలో భాగంగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికులకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుందని, నైపుణ్యం లేని కార్మికుల నైపుణ్యం పెంపొందించేందుకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షల ద్వారా చిన్నారులను ఆరోగ్యవంతులు గా మార్చడమే బాల భరోసా ఉద్దేశ్యం.

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క.




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 01 ములుగు** శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము, పోషణ్ అభియాన్, విభాగాలు సంయుక్తంగా "బాల భరోసా" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
జిల్లా సంక్షేమ అధికారిణి ఈ పి ప్రేమలత అధ్యక్షతన నిర్వహించిన
ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ఈ "బాల భరోసా" కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, అందులో భాగంగానే ఆరు సంవత్సరాల లోపు వయస్సున్న చిన్నారులలో పుట్టుకతో వచ్చే
శారీరక ఒ మానసిక అభివృద్ధి లోపాలను గుర్తించడానికి ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా 6 సంవత్సరాలలోపు పిల్లలలో శారీరక
ఒ మానసిక అభివృద్ధి లోపాలు లేదా ఏమైనా ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలను ఉన్నట్లయితే వాటిని ముందుగానే పసిగట్టే అవకాశం ఉంటుందని తద్వారా సకాలంలో వారికి అవసరమైన చికిత్స అందించి ఆ చిన్నారులకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు.
నేటి బాలలే రేపటి ఆరోగ్యవంతమైన తెలంగాణ రాష్ట్రానికి పౌరులనే ఆలోచనతో "బాల భరోసా" కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, బాల భరోసా అంటేనే పిల్లల ఆరోగ్యానికి బాసటగా నిలిచి వారి నిండు భవిష్యత్తుకు భరోసా ఇవ్వడం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ బి ఎస్ కే టీంలు కానీ,



అంగన్వాడీ టీచర్లు కానీ, ఆశా కార్యకర్తలు కానీ లేదా తల్లిదండ్రులు కానీ పుట్టిన నాటి నుండి ఆరు సంవత్సరాల లోపు వయసున్న చిన్నారులలో శారీరక మానసిక అభివృద్ధి లోపాలు ఉన్నట్లుగా గుర్తిస్తే వెంటనే ఆర్ బి ఎస్ కే బృందాలను సంప్రదించడం ద్వారా "బాల భరోసా కార్యక్రమం" లో భాగంగా ఆ చిన్నారులపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించి అవసరమైన చికిత్స అందించి వారిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వివరించారు.
ఈ సందర్భంగా సమాజంలోని పౌరులంతా తమ చుట్టుపక్కల ఇటువంటి చిన్నారులు ఎవరైనా ఉన్నట్లయితే తప్పకుండా బాల భరోసా కార్యక్రమం ద్వారా వారికి బాసటగా నిలుద్దామని పిలుపునిచ్చారు.
ముందుగా జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి శ్యాము మ్యామ్ పిల్లల వివరాలు వారి స్థితిగతులు గౌరవ మంత్రివర్యులు గారికి వివరించారు. 640 అంగన్వాడీ కేంద్రాల్లో 17375 పిల్లలకు , 42 రకాల ప్రశనలతో కూడిన ప్రశనవాలి తో అంగన్వాడీ టీచర్ 17093పిల్లలను గుర్తించడం జరిగిందిఅందులో భాగంగా, 6779 పిల్లలకు స్క్రీనింగ్ పరీక్ష చేయగ అందులో ఆర్ బి ఎస్ కే టీం 4డి ఆధారంగా 65 మంది పిల్లలని హై రిస్క్ పిల్లలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నేడు (01.05.2026) 43 మంది పిల్లలకు మెడికల్ చెక్ అప్ చేయడం జరిగింది అందులో హై రిస్క్ పిల్లలను డి ఈ ఐ సి వరంగల్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు
అనంతరం ములుగుతో పాటు జిల్లాలోని ఏటూరు నాగారం, మంగపేట, వాజేడు ఒ వెంకటాపురం వంటి మారుమూల ప్రాంతాల నుండి జిల్లా వ్యాప్తంగా గుర్తించినటువంటి సుమారు 50 మంది ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలోని ప్రత్యేక వైద్య బృందాల ద్వారా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు సిడిపిఒ కూచన శిరీష, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జీ. ఓంకార్, ఆర్ బి ఎస్ కే జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ నరహరి, స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం డి ఎం సి రమాదేవి, సఖి సి ఎ లావణ్య, సి. హెచ్. ఎల్ కోఆర్డినేటర్ ఏ నరేష్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, డిహెచ్ఈ డబ్బు పోషణ్ అభియాన్, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఎదగడానికి విద్య ఎంతో ముఖ్యం: ఎమ్మెల్యే మాణిక్ రావు

## సందడి చేసిన సినీ తార నిధి అగర్వాల్

**జహీరాబాద్, మే 1 ప్రజాబలం ప్రతినిధి :** జీవితంలో ఎదగడానికి విద్య ఎంతో ముఖ్యమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. పట్టణ శివారులో శు









క్రవారం వుడ్ రాక్ వరల్డ్ పాఠశాలను ఎమ్మెల్యే మాణిక్ రావు, సినీనటి నిధి అగర్వాల్, దర్శకుడు హరీష్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సినీనటి నిధి అగర్వాల్ పాఠశాల ప్రాంగణంలో తిరిగి విద్యార్థులతో కలిసి సందడి చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని వసతులతో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి జహీరాబాద్ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడంతో పాటు ముందుకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, మున్సిపల్ చైర్మన్ యూనస్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు సర్దార్ భాష, సుధీష్ణ, ప్రిన్సిపల్ వినీల, విద్యార్థి, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లట్టుపల్లి సప్తయతన ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన....

## భక్తులతో కిటకిటలాడిన శ్రీ లలిత దేవి ఆలయం....

## భక్తులకు అన్నప్రసాద వితరణ..

బిజినేపల్లి, మే 1: బిజినేపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామంలో వెలసిన సప్తయతన ఆలయంలోని శ్రీ చక్రపురవాసిని శ్రీ లలిత దేవి ఆలయంలో శు భముహూర్తంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని భక్తి భరితంగా ఆరాధించారు.



ఉదయం ప్రారంభమైన పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య కొనసాగగా, మహిళలు ప్రత్యేకంగా పాల్గొని కుంకుమార్చన నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఆలయం ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.
కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, మధ్యాహ్నం వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ కాకోజు పాండురంగ స్వామి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సిరిపురం వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే ఒకటి(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లిమండలం సిరిపురం గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో జరిగిన భద్రేశ్వర స్వామి జాతర మరియు ప్రత్యేక పూజా కార్యక్రమంలో దీ=ా పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ బట్టు రమేష్, శేఖర్, యువ నాయకుడు చంటి,గ్రామస్తులు మరియు భక్తులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు

# పట్లూర్ జెడ్ పి హెచ్ ఎస్,పాఠశాల విద్యార్థుల ఘనవిజయం





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 1(ప్రజాబలం): వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం నిన్న వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మర్పల్లి మండలంలోని పట్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 64 మంది ఉత్తీర్ణులై పాఠశాల 93 శాతం ఉత్తీర్ణత సాధించడం వి శే ష ం . ఎా ం. ు శా ల లో తెలుగుమీడియంవిద్యార్థినవదీప్538/600మార్కులతో మండల స్థాయిలోనే కాకుండా పాఠశాలలో కూడా టాపర్‌గా నిలిచాడు. ఇదే విధంగా ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని బి. పావని 512/600 మార్కులతో మండల మరియు పాఠశాల టాపర్‌గా నిలిచి ప్రతిభను చాటింది.

ఈ ఫలితాలు పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆకుల వేదవ్రత్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల గ్రామంలోని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# 745 మంది దివ్యాంగులకు 815 కృత్రిమ అవయవాలు మరియు కాలిపర్లను అందించనున్న నారాయణ సేవా సంస్థాన్




**హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, మే 1, 2026 : నారాయణ సేవా సంస్థాన్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మే 3న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో భారీ ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో ముందుగా ఎంపికైన 745 మంది దివ్యాంగులకు మొత్తం 815 నారాయణ మాడ్యులర్ కృత్రిమ అవయవాలు, కాలిపర్లు ఉచితంగా అందించనున్నారు.

సీఎస్ఆర్ భాగస్వాములతో కలిసి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు అవయవాల అమరికతో పాటు, వాటి వినియోగంపై శిక్షణ కూడా ఇస్తారు. ఈ శిబిరం ద్వారా దివ్యాంగులకు స్వావలంబన, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యమని సంస్థ ప్రతినిధులు, తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ మాట్లాడుతూ, “దివ్యాంగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నాం. అవసరమైన ప్రతి ఒక్కరికీ కృత్రిమ అవయవాలు అందించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం మా ముఖ్య లక్ష్యం” అని తెలిపారు.

సంస్థ పేట్రన్ అల్కా చౌదరి మాట్లాడుతూ, “ఇలాంటి శిబిరాలు దివ్యాంగుల జీవితాల్లో కొత్త ఆశను నింపుతాయి. వారికి స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని కల్పించడం మా ధ్యేయం” అని పేర్కొన్నారు.

హైదరాబాద్ ఆశ్రమం హెడ్ మహేంద్ర సింగ్ రావత్ మాట్లాడుతూ, “హైదరాబాద్లో ఈ శిబిరాన్ని నిర్వహించడం గర్వంగా ఉంది. లబ్ధిదారులకు ఉత్తమ సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము” అని తెలిపారు.

శిబిర ఇన్చార్జ్ హరి ప్రసాద్ లడ్డా మాట్లాడుతూ, “లబ్ధిదారుల ఎంపిక నుండి అవయవాల అమరిక వరకు ప్రతిదీ నిపుణుల పర్యవేక్షణలో జరుగుతుంది. వారికి సరైన శిక్షణ కూడా అందిస్తాము” అని చెప్పారు

# మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు సన్మానం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 1ఏటూరు నాగారం** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏటూరు నాగారం మండలశీలోని రోహీర్ గ్రామంలో కార్మికుల పట్ల గౌరవాన్ని చాటుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కవిరి అర్జున్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కవిరి అర్జున్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి కార్మికులు చేసే సేవలు అమూల్యమని, వారి కృషి వల్లే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పగిడి బాణయ్య, కుమ్మరి నాగయ్య, పెద్ది శ్రీను, గజ్జల తిరుపతి, సోదరి బైరేష్, సోదరి రాజేష్, పగిడి వెంకటేష్, డోంగిరి రాంబాబు, సుందిల్లా రాజేష్, ఆకుదారి జ్యోతి, తాటిపెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత మండలంగా ఏటూరు నాగారాన్ని తీర్చిదిద్దుతాం

## సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 01 ఏటూరు నాగారం** ఏటూరునాగారం గ్రామాన్ని బాల్య వివాహ రహిత మరియు బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దడం మన అందరి సామాజిక బాధ్యత అని గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పిలుపునిచ్చారు.

ఏటూరునాగారం గ్రామ పంచాయతీ మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ బాల సభ”కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే

ఈ సభ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లలకు చిన్నతనం నుండే తమ హక్కుల పట్ల, ముఖ్యంగా సురక్షిత మరియు అసు రక్షిత స్పర్శ పట్ల అవగాహన ఉండాలని ఆమె సూచించారు. పిల్లలు దురలవాట్లకు లోనుకాకుండా విద్యపై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.



కార్యక్రమం లోని హక్కుల అవగాహన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్. హరికృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ మరియు బాలల పై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాల గురించి వివరించారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున పిల్లలు ప్రమాదకరమైన నీటి మడుగులు, చెరువుల వద్దకు ఈతకు వెళ్లరాదని హెచ్చరించారు.పిల్లలకు ఎలాంటి ఆపద కలిగినా వెంటనే 1098టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఏటూరు నాగారం మండలాన్ని బాలల హక్కుల పరిరక్షణలో ఆదర్శ గ్రామంగా నిలుపు తామని సభలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వి. జనార్ధన్, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డు సభ్యులు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వసంత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సభకు ఆహ్వానం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 1 05 2026 ములుగు**ములుగు నియోజకవర్గంలో “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, తేదీ 02-05-2026 న ఉదయం 10:30 గంటల నుండి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ములుగు నియోజకవర్గ స్థాయి ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు

శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2026 మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని సమీక్షిస్తూ ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సమావేశాలలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రైతు సంక్షేమ చర్యలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగ ప్రగతి తదితర అంశాలపై చర్చించబడుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు సూచించడం, ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు.

అందువల్ల ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరుపురం గ్రామం లో శ్రీ భద్రకాళి సామెత వీరబాద్రేశ్వరా స్వామి వారి బ్రహ్మోత్సవాలో పాల్గొన్న రామేశ్వర్ రెడ్డి





**వికారాబాద్ నియోజకవర్గం మే ఒకటి (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** సిరిపురం గ్రామంలో భద్రకాళి వీరభద్రేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బిజెపి మర్పల్లి మండల ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, కార్యక్రమనికి కార్యకర్తల హావనం మేరకు బిజెపి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, మరియు మండల నాయకులతో కలిసి వెళ్లి స్వామివారి పూజాకార్యక్రమం లొ పాల్గొనడం జరిగింది అనంతరం ఆలయ కమిటీ చెర్మన్ శ్రీధర్ రెడ్డి అధ్యక్షులు మరియు మండల నాయకులకు శాలువాతో సత్కారించి ధన్యవాదములు తెలియజేసారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మన్ ఎఎఅ నాగన్న సీనియర్ నాయకులు బలరాం గౌడ్,మండలం ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, ఎజతీ ట్రస్ట్ కో?డినేటర్ శేఖర్ శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మ రెడ్డి, బలవత్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఆలయ కార్యవర్గం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# సామూహిక సత్యనారాయణ వ్రతం - వి ఆర్ 4 సహాయోగ్ ట్రస్టు








**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 మే 2026**వి ఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రతి నెలా నిర్వహిస్తున్న మాదిరి పూజా సామాగ్రి ఉచితముగా సమకూరుస్తు పుప్పాలగూడ గ్రామములో ఉన్న శ్రీ కాశి విశ్వనాథ సమేత నల్ల పోచమ్మ దేవాలయములో యధా విధిగా నిండు పౌర్ణిమ శుక్రవారం రోజున సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం సందర్భముగా గణపతి, గౌరమ్మ పూజలతో పాటు వినూత్న రీతిలో నవగ్రహాలు, అష్ట దిక్పాలకులకు వారి ప్రీతి పాత్రమైన ధాన్యాలతో, చందన భరిత అక్షింతలతో మండువ మధుసూదన్ శర్మ పౌరహిత్యంలో పూజలను అంద పిండ బ్రహ్మాండముగా నిర్వహించి, తదనంతరము స్వామి వ్రతం సంపూర్ణము కావించ బడినదని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరచారు, తదనంతరము పూజలకు సేవా భావముతో సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన శ్రీ కాశి విశ్వనాథ సమేత నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులకు ట్రస్టు ద్వారా హృదయ పూర్వక ధన్యవాద ప్రస్తావన తెలియ చేయడం జరిగినది.

# ఏటూరునాగరం మేజర్ గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ బహూకరణ




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 01 ఏటూరు నాగారం** బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబ
వారి తాతగారైన దివంగత కాకులమర్రి రాఘవరావు గారి జ్ఞాపకార్థం వీరు తమ సొంత నిధులతో కొనుగోలు చేసిన డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను గ్రామ పంచాయతీకి బహూకరణగా అందజేశారు.
ఏటూరునాగరం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణించినప్పుడు, మృతదేహాన్ని భద్రపరచుకోవడానికి ఫ్రీజర్ బాక్స్ కోసం మంగపేట వంటి సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకోవాల్సి వచ్చేది. వేరే ప్రాంతాల నుండి తెచ్చుకోవడంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, చూసి చలించిపోయిన సర్పంచ్ కుటుంబం, స్థానికంగానే ఈ సదుపాయం ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా, తమ సొంత నిధులను వెచ్చించి ఈ ఫ్రీజర్ బాక్స్‌ను కొనుగోలు చేసి పంచాయతీకి అప్పగించారు. దీనివల్ల నిరుపేదలకు మరియు మారుమూల గ్రామ ప్రజలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, సమయం కూడా ఆదా అవుతుంది.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఈ చిన్న సహాయం చేయడం తమ కుటుంబానికి ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు.
తమ కుటుంబ పెద్దల స్మారకార్థం ప్రజలకు ఉపయోగపడేలా ఈ బహుకరణ చేయడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వి జనార్ధన్, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, వార్డ్ సభ్యులు కొండాయి చిన్ని, గంప కిరణ్, ఏంపెల్లి రాజు, గ్రామపంచాయతీ కారోబర్ సర్వ వెంకన్న , వార్డు సభ్యులు నాగవత్ కిరణ్, కాకులమర్రి అరుణమ్మ, రెడ్డి ప్రమీల, పంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్ట్ అభివృద్ధికి మరో ముందడుగు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department - Sangareddy District - "Operation & Maintenance - Painting to RC Gates, Hoist equipment, Stop log elements, Gantry crane of M.Bagareddy Singur Project, Singur(V), Pulkal(M), - Administrative approval - Accorded - Orders - Issued.

IRRIGATION & CAD (PROJECTS-II) DEPARTMENT

G.O.Rt.No.190 Dated:30.04.2026
Read the following:

1. G.O.Ms.No.45, Irrigation & CAD (Ser-II) Dept., Dt.28.12.2020.
2. From the Engineer-in-Chief (O&M), Hyderabad, Lr.No.ENC(O&M)/EE-I/DEE-II/AEE-II/SRD/Singur/3023, Dt.11.03.2026.

****

ORDER:

Government keeping in view of the circumstances reported by the Engineer-in-Chief (O&M), Hyderabad in the reference 2nd read above and after careful examination of the matter, hereby accord administrative approval for the work "Operation & Maintence - Painting to RC Gates, Hoist equipment, Stop log elements, Gantry crane of M.Bagareddy Singur Project, Singur(V), Pulkal(M), Sangareddy District" for an amount of Rs.814.00 Lakhs, subject to the following conditions:

1. The Chief Engineer (I), Sangareddy is responsible for correctness of the measurement, lead, datas and provisions made in the estimate.
2. The Chief Engineer (I), Sangareddy shall ensure that, there should not be any duplication of work with the other works.

2. The above expenditure shall be debited to the Head of Account:" 2700-01-800-00-26-270-272".
3. This order does not require the concurrence of Finance Department vide G.O 1st read above.
4. The Engineer-in-Chief (O&M), Hyderabad shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

E.SRIDHAR
SECRETARY TO GOVERNMENT



జలకళ సంతరించుకున్న సింగూరు ప్రాజెక్టు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 01 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా** :సంగారెడ్డి జిల్లాలోని సింగూర్ ప్రాజెక్ట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.(ఆర్ సి) గేట్లు, హోయిస్ట్ పరికరాలు, స్టాప్ లాగ్ ఎలిమెంట్స్, గ్యాంట్రీ క్రేన్‌లకు పెయింటింగ్ ఌ నిర్వహణ పనులకు, పరిపాలనా అనుమతి,మొత్తం రూ. 8.14, కోట్ల నిధులు మంజూరు,ఈ చర్యల ద్వారా ప్రాజెక్ట్ సామర్థ్యం పెరిగి, రైతులకు నీటి సరఫరా మరింత సమర్థవంతంగా అందేలా మార్గం సుగమం అవుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదామోదర్ రాజానరసింహ,నాయకత్వంలోప్రభుత్వం అభివృద్ధి దిశగా, దృఢమైన అడుగులు వేస్తోంది .రైతు సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.....

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మే 1 ప్రజాబలం ప్రతినిధి :** అంగన్వాడి టీచర్లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడీ సిబ్బంది సేవలు మరింత సమర్థవంతంగా, వేగంగా ప్రజలకు చేరేందుకు ఈ డిజిటల్ సదుపాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, గర్భిణీ స్త్రీల సంక్షేమం వంటి ముఖ్యమైన విషయాల్లో ఈ టెక్నాలజీ మంచి మార్పు తెస్తుందని, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని సేవలను ఇంకా మెరుగుపరచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,జ.ఎ.జూశీ సుశీల,సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్,రాధమ్మ,సునీత బాయి,సద్గుణ, అనిత,నీరజ గ్రేస్, పవన్,శ్రీశైలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.....




# శ్రీ హిమాచల నరసింహస్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 01 మంగపేట** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వం నుంచి స్వామికి తల్లులకు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు పుస్తెలతాడు గ్రామీణ పంచాయతీరాజ్ మినిస్టర్ దానసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పండితులకు అందజేశారు శ్రీ హేమాచల
లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి కళ్యాణ మహోత్సవం
చూడడానికి నలుమూలల నుంచి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ చతిస్గడ్ మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం మహోత్సవాన్ని తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు సేకరించారు
ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ ఐటిడిఎ పిఓ
ఏ ఎస్ పి కుంజ సూర్యమల్లూరు ఈవో వీరస్వామి పాల్గొన్నారు

# విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.ఫలితాలకు భయపడొద్దు విద్యార్థులకు బాలానగర్ సీఐ మనోధర్యం



**కూకట్పల్లి (ప్రజాబలం ) మే 01:** తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు,తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూసిన పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. అయితే, ఈ ఫలితాల వేళ విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనను దూరం చేసేందుకు, వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు బాలానగర్ సీఐ నర్సింహారాజు వినూత్నంగా స్పందించారు.
బాలానగర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫెయిలైన విద్యార్థులతో సీఐ ముఖాముఖి మాట్లాడారు.?పరీక్ష కేవలం ఒక ప్రక్రియ మాత్రమే పరీక్షా ఫలితం మీ సామర్థ్యాన్ని ఆ క్షణానికి మాత్రమే అంచనా వేస్తుంది. అది మీ వ్యక్తిత్వాన్నో, భవిష్యత్తునో నిర్ణయించలేదు అని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.
కెరటం నాకు ఆదర్శం అది లేచి పడుతున్నందుకు కాదు, పడినా తిరిగి లేస్తున్నందుకు అంటూ విద్యార్థుల్లో పోరాట పటిమను రగిల్చారు. ?ఈ సందర్భంగా తల్లిదండ్రుల బాధ్యతను గుర్తు చేస్తూ సీఐ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ?పిల్లల మార్కులను మీ పరువు ప్రతిష్టలతో ముడిపెట్టకండి. పక్కింటి వారితో, బంధువుల పిల్లలతో పోల్చి వారిపై ఒత్తిడి పెంచవద్దు. పిల్లల ప్రతిభను గుర్తించి, వారికి అండగా నిలవాల్సిన సమయం ఇదని అన్నారు. ఓటమి అనేది జీవితం ముగింపు కాదు, అది మరో విజయానికి తొలి పాఠం అని సీఐ పిలుపునిచ్చారు. చదువులో వెనుకబడిన వారు సైతం ఇతర రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలను ఉదాహరణగా చూపిస్తూ, విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# జహీరాబాద్ లో ఘనంగా మే డే

## మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లపై పోరాటం

## సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్లేశం

**జహీరాబాద్ మే 1 ప్రజాబలం ప్రతినిధి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ అవి రద్దు అయ్యేవరకు మే డే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేస్తూ బానిసలుగా










మార్చేందుకు కుట్ర చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. జహీరాబాద్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లేశం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేస్తామని కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు కదిలి రావాలని గత ఐదు సంవత్సరాలుగా లేబర్ కోడ్స్ అమలు కాకుండా కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టిందని, ఇప్పుడు బరితెగించిన కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోడ్స్ ను అమలు చేయడం సరైనది కాదని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం కోసమే లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని, కనీస వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం కనీస వేతనాలు వెజ్ కోడ్ లో కేవలం 178 రూపాయలు అమలు చేస్తామని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు చేయడం ద్వారా కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను పెట్టుబడిదారులకు దాసోహం చేయడమే అన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం సరైనది కాదని లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా పోరాడి కనీస వేతనాలు, చట్టపరమైన సౌకర్యాలు సాధించేందుకు మరిన్ని ఉద్యమాలు పోరాటాలు మేడేస్ఫూర్తితో చేస్తామని అన్నారు. కార్మికులను బానిసలుగా మార్చేందుకు పెట్టబడుదారులకు దాసోహం చేయడం కోసమే ఈ ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మహీంద్రా అండ్ మహీంద్రా మహీంద్రా ట్రాక్టర్ ఫిరామల్ సిఐఈ రాకుల్ ఆల్ఫ్ సిఐటియు యూనియన్ల ప్రధాన కార్యదర్శిలు నరేష్ మహేశ్వర్ నరసయ్య సందీప్ రెడ్డి నారాయణ రవి మున్సిపల్ అంగన్వాడీ ఆశ మధ్యాహ్నభోజనం గ్రామపంచాయతీ తదితర రంగాల యూనియన్ల నాయకులు యశోదమ్మ సంజీవ ఎల్లప్ప ఖలీల్ గౌరమ్మ నందమ్మ బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికుల సమ్మె




**జహీరాబాద్ మే 1 ప్రజా బలం ప్రతినిధి:** మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న పిఎఫ్,వంఅ చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని CITU ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా జ౫ఖ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ పిఎఫ్,వంఅ పెండింగ్లో ఉండటం మూలంగా కార్మికుల పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని, మనోవేదన గురవుతున్నారని తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు కార్మికులకు రావాల్సిన సబులు నూనెలు యూనిఫామ్ షూస్ తదితర సౌకర్యాలు కూడా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు ఎండలు మండుతున్న తరుణంలో ఒక్క పూట డ్యూటీలను అమలు చేయాలని కోరారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిఐటియు యూనియన్ నాయకులు సంజీవ్, మోహన్, యశోదమ్మ, సిద్దమ్మ, తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన గారి కొండల్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మే ఒకటి (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామ వాస్తవ్యులు పి నవీన్, మాన్వి ధృతి, నూతన వధూవరులను ఆశీర్వదించిన వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సురేష్, మాజీఎంపిటిసిసురేష్, గ్రామ పెద్దలు యువకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులువధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించినట్లు తెలిపారు,

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృషితో జహీరాబాద్‌కు "గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీ"

## ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నా ప్రధాని మోదీ

**జహీరాబాద్, మే 1? ప్రజా బలం ప్రతినిధి :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపడుతున్న 12 గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్ జోన్లలో ఒకటి తెలంగాణలోని జహీరాబాద్‌కు కేటాయించబడింది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మన రాష్ట్రానికి, ముఖ్యంగా జహీరాబాద్ ప్రాంతానికి తీసుకురావడంలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ చూపి ఎంతో కృషి చేశారు.

భారీ ఉపాధి అవకాశాలు

ఈ ప్రాజెక్ట్ ద్వారా జహీరాబాద్ ప్రాంతంలో సుమారు 10 లక్షల మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పించాలనేది కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

అద్భుతమైన కనెక్టివిటీ

భౌగోళికంగా మరియు కనెక్టివిటీ పరంగా అనుకూలమైన ప్రాంతం జహీరాబాద్. నేషనల్ హైవే 65 సమీపంలోని న్యాల్కల్ మరియు ఝరాసంఘం మండలాల మధ్య ఈ ఇండస్ట్రియల్ సిటీ రూపుదిద్దుకోనుంది. హైదరాబాద్ నుండి కేవలం 80 కిలోమీటర్లు, విమానాశ్రయం నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల భవిష్యత్తులో జహీరాబాద్ ఒక మహానగరంగా విస్తరించే అవకాశం ఉంది.

పరిశ్రమల వికేంద్రీకరణ

ఐటీ మరియు పారిశ్రామిక రంగాలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, వరంగల్ మరియు జహీరాబాద్ వంటి ప్రాంతాలకు విస్తరించాలనే సంకల్పంతో కేంద్రం పని చేస్తోంది.

పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాలు

జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ అమలు కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సుమారు రూ. 2,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాయి.

కేవలం మౌలిక సదుపాయాల (Infrastructure) కల్పన కోసమే జహీరాబాద్‌లో రూ. 1,695 కోట్లు ఖర్చు చేయనున్నారు.

ఈ ప్రాజెక్ట్ ద్వారా జహీరాబాద్ ప్రపంచ స్థాయి స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అవతరించబోతోంది.






# శ్రీ హేమచల లక్ష్మి - నృరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క .



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 1 మంగపేట** రాష్ట్ర ప్రభుత్వం తరఫు నుంచి శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ ఆదిలక్ష్మి చెంచులక్ష్మి కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలు అందజేత.

ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామం లో క్రీస్తు శకం ఆరవదశబ్దం లో స్వయంభుగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీ నృరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన స్వామి వారి కళ్యాణం కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి ఙ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క హాజరవ్వగా దేవస్థాన ఈవో తో పాటుగా ఆలయ అర్చక సిబ్బంది పూర్వకుంభంతో స్వాగతం పలకగా అభిజిత్ లగ్నమందు స్వామి కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి ముత్యాల తలంబ్రాలతో పాటుగా పట్టు వస్త్రాలను అందజేశారు,



ఈ సందర్భంగా స్వామి వారి దర్శనం అనంతరం వారి చరిత్ర ను విశిష్టతను వివరించి శేష వస్త్రమును అందజేసిన అర్చక సిబ్బంది ఈ కార్యక్రమంలో...



ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకెన్ ,ఖణూ పి ఓ లెనిన్ వత్సల్ ,జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , RDO ములుగు వెంకటేష్ , ASP ఏటూరునాగారం మనన్ బట్ ,రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ,వీ౯ా తోట రవీందర్ , మల్లూరు దేవస్థానం ఏవో విరస్వామి గ,మరియు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# టికెట్ లేదని 20,000 లంచం డిమాండ్..

## చెప్పుతో కొట్టిన ప్రయాణికులు, కండక్టర్ !

మహబూబ్ నగర్, మే 1, ఇటీవల ఇందిరమ్మ ఇంటి మంజూరు కోసం ఓ మహిళను అధికారి లంచం అడిగితే ఆమె ఎలా బుద్ధి చెప్పిందో తెలుగు రాష్ట్రాలు మొత్తం చూశాయి. లంచం డబ్బులు తీసుకెళ్లి అందరూ చూస్తుండగా నువ్వు అడిగిన డబ్బులు తెచ్చాను తీసుకో అంటూ వెంటపడి మరీ అతడికి బుద్ధొచ్చేలా చేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజాగా ఆర్టీసీ బస్సులో లంచం అడిగిన ఘటన తెలంగాణలో సంచలనంగా మారింది. లంచం అడిగిన టికెట్ ఇన్‌స్పెక్టర్ ను కండక్టర్, ప్రయాణికులు చెప్పుతో కొట్టారు. హైదరాబాద్ నుండి నారాయణ్‌ఖేడ్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును తనిఖీ చేసేందుకు తెలంగాణలోని రాయికోడ్ వద్ద టికెట్ స్క్వాడ్ అధికారులు నిలిపివేశారు. ఆ బస్సులో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. చెకింగ్ సమయంలో ఒక ప్రయాణికుడు టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు టికెట్ ఇన్‌స్పెక్టర్లు గుర్తించారు. అయితే, నిబంధనల ప్రకారం అతనికి విధించాల్సింది రూ. 500. కాగా, జరిమానా విధించకపోగా.. కేసు నమోదు చేయకుండా ఉండేందుకు టికెట్ ఇన్‌స్పెక్టర్ ఆ ప్యాసింజర్, కండక్టర్‌ను ఏకంగా రూ. 20,000 లంచం డిమాండ్ చేశాడు. టికెట్ ఇన్‌స్పెక్టర్ చేసిన ఈ డిమాండ్‌తో కండక్టర్, ప్రయాణికుడితో పాటు బస్సులోని ప్రయాణికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. సహనం కోల్పోయిన వారు ఆ ఆర్టీసీ టికెట్ ఇన్‌స్పెక్టర్‌ను చెప్పులతో కొట్టారు. ఈ క్రమంలో బస్సు కండక్టర్ కూడా ప్రయాణికులతో కలిసి మరిన్ని చెప్పు దెబ్బలు కొట్టి బుద్ధి చెప్పాడని తెలుస్తోంది. సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల సిబ్బందిపై పనిభారం ఎక్కువగా ఉంటుందని తెలిసిందే.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com